# సమాచార హక్కు చట్టం, 2005

## 2005 మే 11 లోక్‌సభ ఆమోదించిన రీతిలో

ప్రతి అధికారయంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కోసం, అధికార యంత్రాంగాల అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు, పౌరులకున్న సమాచార హక్కును చట్టబద్ధం చేయడం కోసం, కేంద్ర సమాచార కమీషన్‌ను, రాష్ట్ర సమాచార కమీషనర్లను నెలకొల్పడం కోసం, సంబంధిత ఇతర అంశాల కోసం ఉద్దేశించినది ఈ చట్టం.

భారత రాజ్యాంగం గణతంత్ర ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పింది. ప్రజాస్వామ్యం సవ్యంగా పనిచేయాలన్నా, అవినీతిని అరికట్టాలన్నా, ప్రభుత్వాలూ, వాటి అంగాలూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నా ప్రజాస్వామ్యంలోని పౌరులకు విషయ పరిజ్ఞానం ఉండడం, సమాచారంలో పారదర్శకత చాలా ముఖ్యం. అయితే సమాచారాన్ని బహిర్గతం చేయడం అన్నది ఆచరణ దగ్గరకు వచ్చే సరికి ప్రభుత్వ కార్యక్రమాల సమర్ధత, పరిమిత ద్రవ్యవనరుల సమర్ధ వినియోగం, సున్నిత సమాచారం గోప్యతను కాపాడడం వంటి ప్రయోజనాలు విరుద్ధంగా మారే అవకాశం ఉంది. అందువల్ల సమాచార హక్కు అన్న ప్రజాస్వామ్య ఆశయానికి పెద్దపీట వేసే క్రమంలో ఈ వైరుధ్యాలను తొలగించాల్సిన అవసరం ఉంది. అందువల్ల సమాచార హక్కు అన్న ప్రజాస్వామ్య ఆశయానికి పెద్దపీట వేసే క్రమంలో ఈ వైరుధ్యాలను తొలగించాల్సిన అవసరం ఉంది.

కాబట్టి, పౌరులకు సమాచారాన్ని అందించే విధానం రూపొందించాల్సి ఉంది.

ఈ క్రింద రూపొందించిన విధానానికి భారత రిపబ్లిక్ 56వ సంవత్సరంలో పార్లమెంట్ చట్ట రూపం ఇచ్చింది.

# చాప్టర్ - 1

**1** 1 ఈ చట్టాన్ని సమాచార హక్కు చట్టం,2005గా వ్యవహరించవచ్చు.

2 జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం మినహా దేశమంతటా ఈ చట్టం వర్తిస్తుంది.

3 సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ (1) సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (1),(2), సెక్షన్ 12,13,15, 16,24,27,28 తక్షణం అమలులోకి వస్తాయి. చట్టంలోని ఇతర నిబంధనలు దీనికి చట్ట రూపం వచ్చిన తర్వాత 120 రోజున అమలులోకి వస్తాయి.

**2.** ఈ చట్టంలో, సందర్భానుసారం ఏమైనా మార్పులు ఉంటే తప్ప,

(ఎ) "సముచిత ప్రభుత్వం" అనగా కేంద్ర ప్రభుత్వం గానీ, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వం గానీ స్థాపించిన, నెలకొల్పిన, లేక వాటి నియంత్రణలో ఉన్న, లేక ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ ప్రభుత్వాల నుండి గణనీయంగా నిధులు అందుతున్న అధికార యంత్రాంగాలు, కేంద్ర ప్రభుత్వం.

పైన చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికార యంత్రాంగాలు రాష్ట్రప్రభుత్వం.

(బి) "కేంద్ర సమాచార కమీషన్" అనగా సెక్షన్ 12లోని సబ్ సెక్షన్ (1) క్రింద ఏర్పాటయ్యే కేంద్ర సమాచార కమీషన్.

(సి) "కేంద్ర పౌర సమాచార అధికారి" అనగా సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (1) క్రింద నియమితులయ్యే కేంద్ర పౌర సమాచార అధికారి. అదే సెక్షన్‌లోని సబ్ సెక్షన్‌లోని సబ్ సెక్షన్ (2) క్రింద నియమితులయ్యే కేంద్ర పౌర సమాచార సహాయ అధికారి కూడా ఈ కోవకే చెందుతారు.

(డి) "ప్రధాన సమాచార కమీషనర్", "సమాచారా కమీషనర్" అనగా సెక్షన్ 12లోని సబ్ సెక్షన్ (3) క్రింద నియమితులయ్యే ప్రధాన సమాచార కమీషనర్, సమాచార కమీషనర్.

(ఇ) " సమర్థాధికారి" అనగా

(1) లోక్ సభ,రాష్ట్ర శాసన సభ, కేంద్ర పాలిత ప్రాంత శాసనసభలకు సంబంధించి స్పీకర్, రాజ్యసభ,రాష్ట్ర విధానమండలాలుకు సంబంధించిన ఛైర్మన్.

(2) సుప్రీం కోర్టుకు సంబంధింషి భారత ప్రధాన న్యాయమూర్తి.

(3) హైకోర్టుకు సంబంధించి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి.

(4) రాజ్యాంగం ప్రకారం, రాజ్యాంగం క్రింది ఏర్పాటయిన ఇతర యంత్రాంగాలకు సంబంధించి రాష్ట్రపతి లేక గవర్నరు.

(5)రాజ్యాంగంలోని ఆర్టికల్ 239 క్రింద నియమితులైన అడ్మినిస్ట్రేటర్.

(ఎఫ్) 'సమాచారం' అనగా రికార్డులు, పత్రాలు, మెమోలు, ఇ-మెయిల్స్ అభిప్రాయాల, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర్వులు, లాగ్‌బుక్స్, కాంట్రాక్టులు, నివేదికలు, పేపర్లు, శాంపిళ్ళు, మోడల్స్, డేటా సహా ఎలక్ట్రానిక్ రూపంతో పాటు ఏరూపంలోనయినా ఉన్న సమాచారం. అమలులో ఉన్న మరే చట్టం ప్రకారమయినా ప్రభుత్వ యంత్రాంగం సంపాదించదగిన ఏ ప్రయివేటు సంస్థకు సంబంధించిన సమాచారమయినా ఈ చట్టం ప్రకారం సమాచారమే.

(జి) "నిర్ణీత" అనగా ఈ చట్టం క్రింద రూపొందించిన రూల్స్ ప్రకారం ప్రభుత్వం గానీ, సమర్ధాధికారి గానీ నిర్ణయించిన విధంగా

(హెచ్) "అధికార యంత్రాంగం" అనగా ఈ క్రింది పద్ధతులలో ఏర్పాటయిన ప్రభుత్వ, స్వపరిపాలనా సంస్థలు

ఎ. రాజ్యాంగం క్రింద లేదా రాజ్యాంగం ద్వారా

బి. పార్లమెంట్ రూపొందించిన ఏ చట్టం ప్రకారమయినా

సి. రాష్ట్ర శాసన సభలు రూపొందించిన మరే చట్టం ప్రకారమయినా

డి. సముచిత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ లేదా ఉత్తర్వు ద్వారా

(1) సొంతమయిన, నియంత్రణతో ఉన్న లేదా గణనీయంగా నిధులు పొందుతున్న సంస్థలు.

(2) ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సముచిత ప్రభుత్వం నుండి గణనీయంగా నిధులు అందుకుంటున్న ప్రభుత్వేతర సంస్థలు కూడా అధికార యంత్రాంగం క్రిందకే వస్తాయి.

(ఐ) "రికార్డు" అనగా

ఎ. ఏదయినా పత్రం, రాతప్రతి, ఫైలు

బి. ఏదయినా మైక్రోఫిల్ము, మైక్రో ఫిష్ (ఫైలు చేయడానికి వీలయిన మైక్రోఫిల్మ్), పత్రం ఫాక్సిమిలి ప్రతి.

సి. అలాంటి మైక్రోఫిల్ముల నుంచి తీసిన చిత్రం లేక చిత్రాలు (అదే సైజులో గానీ, పెద్దవి చేసి గానీ) మరియు

డి. కంప్యూటర్ లేదా మరేదైనా పరికరం ద్వారా ఉత్పత్తి అయ్యే సమాచార సంపత్తి.

జె. " సమాచార హక్కు " అనగా ఏ అధికార యంత్రాంగం నియంత్రణ క్రింద ఉన్న సమాచారాన్నయినా ఈ చట్టం క్రింద పొందగలిగే హక్కు, (1) పనులనూ, పత్రాలనూ, రికార్డులనూ తనిఖీ చేసే హక్కు (2) రికార్డులతో ఉన్న సమాచారాన్ని ఎత్తి రాసుకోవడం, వాటి నకలులు, సర్టిఫైడ్ కాపీలు తీసుకోవడం (3) సమాచార సంపత్తి సర్టిఫైడ్ శాంపిళ్ళు తీసుకోవడం (4) డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో క్యాసెట్ల రూపంలో లేక మరే విధమైన ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సమాచారాన్ని పొందడం, అలాంటి సమాచారం కంప్యూటర్‌లోగానీ, మరోవిధమైన పరికరంలోగానీ నిక్షిప్తమై ఉంటే ప్రింట్ అవుట్ల ద్వారా దానిని పొందడం

కూడా ఈ హక్కులో భాగం.

కె. "రాష్ట్ర సమాచార కమీషన్;; అనగా సెక్షన్ 15లోని సబ్ సెక్షన్ (1) క్రింద ఏర్పాటయ్యే రాష్ట్ర సమాచార కమీషన్

ఎల్. "రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్", " రాష్ట్ర సమాచార కమీషనర్ " అనగా సెక్షన్ 15లోని సబ్ సెక్షన్ (3) క్రింద నియమితులయ్యే రాష్ట్రప్రధాన సమాచార కమీషనర్, రాష్ట్ర సమాచార కమీషనర్.

ఎమ్. "రాష్ట్ర పౌర సమాచారా అధికారి" అనగా సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (1) క్రింద నియమితులయ్యే రాష్ట్ర పౌర సమాచార అధికారి, అదే సెక్షన్‌లోని సబ్ సెక్షన్ (2) క్రింద నియమితులయ్యే రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారి కూడా ఈ కోవకే చెందుతాడు.

ఎన్. తృతీయ పక్షం అనగా అధికార యంత్రాంగం సహా సమాచారం కోసం అభ్యర్థించే పౌరుడు కాక ఇతర వ్యక్తి ఎవరైనా

## చాప్టర్ - II

### సమాచార హక్కు అధికార యంత్రాంగాల విధులు

3. ఈ చట్టంలోని నిబంధనలకు లోబడి పౌరులందరికీ సమాచారాన్ని పొందే హక్కు ఉంటుంది.

4. (1) ప్రతి అధికార యంత్రాంగమూ

(ఎ) ఈ చట్టం ప్రకారం సమాచార హక్కు అమలయ్యేందుకు వీలైన నిర్ణీత రీతిలో తమ దగ్గరున్న అన్ని రికార్డులనూ పట్టికలు, పద సూచికలతో సక్రమంగా నిర్వహించాలి. కంప్యూటర్‌లోకి ఎక్కించదగిన అన్ని రికార్డులలోని సమాచారం అందుబాటులో ఉండేందుకు వీలుగా, వనరుల లభ్యతపై ఆధారపడి, సహేతుకమైన కాలపరిమితిలోపు ఆ రికార్డులలోని సమాచారాన్ని దేశ వ్యాపిత నెట్‌వర్క్‌లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలి.

(బి) ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత 120 రోజులలోగా ఈ క్రింది వాటిని ప్రచురించాలి.

(1) ఆ అధికార యంత్రాంగానికి సంబంధించిన వివరాలు, విధులు

(2) దాని అధికారులు, ఉద్యోగులకున్న అధికారాలు, విధులు

(3) పర్యవేక్షణ, జవాబుదారీతనానికి సంబంధించిన మార్గాలతోపాటు, నిర్ణయ ప్రక్రియలో అనుసరించే విధానాలు.

(4) కార్యనిర్వహణలో పాటించే సూత్రాలు.

(5) దాని దగ్గర ఉన్న, లేక నియంత్రణలో ఉన్న, లేదా కార్యనిర్వహణలో దాని ఉద్యోగులు పాటించే నియమ నిబంధనలు, ఆదేశాలు, మాన్యువళ్ళు, రికార్డులు.

(6) దాని దగ్గర ఉన్న, లేక నియంత్రణలో ఉన్న పత్రాల రకాలకు సంబంధించిన ప్రకటన

(7) దాని విధానాల రూపకల్పన కోసం, లేక వాటి అమలుకోసం పౌరులతో సంప్రదింపులు జరిపేందుకూ లేక వారి ప్రాతినిధ్యం స్వీకరించేందుకూ ఏదైనా పద్ధతి ఉన్నట్లయితే ఆ వివరాలు.

(8) దానిలో భాగంగా గానీ, లేక సలహాలు ఇచ్చేందుకు గానీ ఇద్దరు లేక అంతకన్నా ఎక్కువ మంది సభ్యులతో బోర్డులు, కౌన్సిళ్ళు కమిటీలు, ఇతర సంస్థలు ఏర్పాటయి ఉంటే వారి వివరాల ప్రకటన. ఈ బోర్డులు, కౌన్సిళ్ళు, ఇతర సంస్థల సమావేశాలకు ప్రజలను అనుమతిస్తున్నదీ లేనిదీ, ఆ సమావేశాలు వివరాలు ప్రజలకు అందుబాటులో ఉన్నదీ, లేనిదీ.

(9) దాని అధికారుల, ఉద్యోగుల సమాచార సంపుటం

(10) దాని అధికారులు, ఉద్యోగులు పొందే నెలవారీ వేతనం, దాని నిబంధనల ప్రకారం ఉన్న పరిహారం చెల్లింపు వ్యవస్థ వివరాలు.

(11) అన్ని ప్రణాళికలు, ప్రతిపాదిత వ్యయాలు, జరిపిన చెల్లింపుల వివరాలు విడివిడిగా పేర్కొంటూ దాని క్రింద ఉన్న అన్ని ఏజెన్సీలకూ కేటాయించిన బడ్జెట్ వివరాలు.

(12) సబ్సిడీ పథకాల అమలు తీరు, వాటికి కేటాయించిన నిధులు, ఆ పథకాల లబ్దిదారుల వివరాలు.

(13) అది  మంజూరు చేసే రాయితీలు, పర్మిట్లు, అనుమతులను పొందుతున్న వారి వివరాలు.

(14) దానికి అందుబాటులో ఉన్న లేక నియంత్రణలో ఉన్న సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో కుదించి ఉంటే ఆ వివరాలు.

(15) ప్రజల కోసం ఏదైనా గ్రంధాలయం, లేక పఠనాలయం నిర్వహిస్తూ ఉండి ఉంటే వాటి పనివేళలతో పాటు, సమాచారం పొందేందుకు ప్రజలకున్న సదుపాయాల వివరాలు.

(16) పౌర సమాచార అధికారుల పేర్లు, హోదాలు, ఇతర వివరాలు.

(17) నిర్ణయించిన తీరుగా ఇతర సమాచారం ఏదైనా, ఆ తర్వాత ఈ ప్రకటనలన్నీ ప్రతి ఏడాది తాజా సమాచారంతో సరిచేసి మళ్ళీ ప్రకటించడం.

(సి) ముఖ్యమైన విధానాలను రూపొందించేప్పుడు గానీ, ప్రజలపై ప్రభావం చూపించే నిర్ణయాలను ప్రకటించేప్పుడు గానీ వాటుకి సంబంధించిన అన్ని వాస్తవాలనూ ప్రచురించాలి.

(డి) (1) పాలనాపరమైన, లేక అర్ధన్యాయ (క్వాసీ జ్యుడీషియల్) నిర్ణయాలకు గల కారణాలేమిటో ఆ నిర్ణయాల ప్రభావానికి లోనయ్యే వ్యక్తులకు వివరించాలి.

(2) సమాచారాన్ని పొందడం కోసం ప్రజలు వీలైనంత తక్కువగా ఈ చట్టాన్ని ఆశ్రయించేట్లు చూడడం కోసం సబ్ సెక్షన్ (1)లోని క్లాజ్ (బి) నిర్దేశిస్తున్న రీతిగా ప్రతి అధికార యంత్రాంగమూ ఎవరూ కోరకుండానే వీలైనంత ఎక్కువ సమాచారాన్ని ఇంటర్నెట్‌తో సహా వివిధ ప్రసార సాధనాల ద్వారా క్రమానుగతంగా ప్రజలకు అందించేందుకు కృషి చేయాలి.

(3) సబ్ సెక్షన్ (1) నిర్దేశిస్తున్న విధంగా వ్యవహరించేకప్పుడు, ప్రతి సమాచారాన్ని ప్రజలకు తేలికగా అందుబాటులో ఉండే రూపంలో, రీతిగా విస్తృతంగా వ్యాప్తి చేయాలి.

(4) అన్ని రకాల సమాచారాలనూ వ్యాప్తి చేసేప్పుడు ఎంత చౌకగా ఆ పని చేయగలం, స్థానికంగా వాడుకలో ఉన్న భాష, సమాచార వ్యాప్తికి స్థానికంగా బాగా ఉపకరించే పద్ధతులు, సమాచారం తేలికగా, వీలైనంత వరకూ ఎలక్ట్రానిక్ రూపంలో కేంద్ర పౌర సమాచార అధికారికి లేక రాష్ట్ర పౌర సమాచార అదికారికి అందుబాటులో ఉండటం, రుసుము, లేక ప్రసార మాధ్యమాల వ్యయం, లేక ప్రచురణ వ్యయం అందుబాటులో ఉండటం వంటి విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**వివరణ :** సబ్ సెక్షన్ (3)(4) కు సంబంధించి వ్యాప్తి చేయడం అనగా నోటీసు బోర్డులు, వార్తా పత్రికలు, బహిరంగ ప్రకటనలు, మీడియా ప్రసారాలు, ఇంటర్నెట్, లేక అధికార యంత్రాంగం కార్యాలయాలను తనిఖీ చేయడం సహా ఇతర మార్గాల ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం.

5 (1) ఈచట్టం అమలులోకి వచ్చిన తర్వాత 120 రోజులలోగా ప్రతి అధికార యంత్రాంగమూ ఈ చట్టం క్రింద సమాచారాన్ని కోరే వారికి ఆ సమాచారాన్ని అందించడం కోసం అన్ని పాలనా యూనిట్లు, లేక కార్యాలయాలలో ఎంతమంది అవసరమో అంతమంది కేంద్ర పౌర సమాచార అధికారులను లేక రాష్ట్ర పౌర సమాచార అధికారులను నియమించాలి.

(2) సబ్‌సెక్షన్ (1)లోని నిబంధనలకు విరుద్ధం కాని రీతిలో ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత వంద రోజులలోగా ప్రతి అధికార యంత్రాంగమూ ప్రతి సబ్‌డివిజన్ స్థాయిలో లేక ఇతర జిల్లా విభాగాల స్థాయిలో సమాచారం కోసం దరఖాస్తులనూ లేక అప్పీళ్ళనూ స్వీకరించేందుకు ఒక అధికారిని కేంద్ర పౌర సమాచార సహాయ అధికారిగా లేక రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారిగా నియమించాలి. అలా స్వీకరించిన దరఖాస్తులనూ లేక అప్పీళ్ళను ఆ అధికారులు వెంటనే కేంద్ర పౌర సమాచార అధికారికి లేక రాష్ట్ర పౌర సమాచార కమీషన్‌కు లేక సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (1) క్రింద నిర్దిష్టపరచిన సీనియర్ అధికారికీ లేక కేంద్ర సమాచార కమీషన్‌కు లేక రాష్ట్ర సమాచార కమీషన్‌కు పంపాల్సి ఉంటుంది. సమాచారం కోసం దరఖాస్తునూ లేక అప్పీలునూ కేంద్ర పౌర సమాచార సహాయ అధికారికీ లేక రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారికీ అందించిన పక్షంలో దానికి జవాబు ఇచ్చేందుకు సెక్షన్ 7లోని సబ్ సెక్షన్ (1) క్రింద నిర్ణయించిన కాల పరిమితికి అయిదు రోజులు కలపాల్సి ఉంటుంది.

(3) సమాచారం కోసం వచ్చిన ప్రతి అభ్యర్థననూ ప్రతి కేంద్ర పౌర సమాచార అధికారి లేక ప్రతి రాష్ట్ర పౌర సమాచార అధికారి పరిశీలించాలి. సమాచారం కోరుతున్న వ్యక్తులకు సహేతుకమైన స్థాయి వరకూ సహకారం అందించాలి.

(4) కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి తమ సక్రమ విధి నిర్వహణకు అవసరం అని భావించిన పక్షంలో మరే ఇతర అధికారి సహకారాన్నయినా కోరవచ్చు.

(5) సబ్ సెక్షన్ (4) క్రింద కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఇతర అధికారుల సహకారాన్ని కోరినపుడు ఆ అధికారులు ఆ కోరిన సహకారాన్ని అందించాలి. అటువంటి సందర్భాలలో ఈ చట్టంలోని నిబంధనల ఉల్లంఘున క్రిందకు రాకుండా ఉండేందుకు ఆ సహకారం అందించే అధికారులను కేంద్ర పౌర సమాచార అధికారి, లేక రాష్ట్ర పౌర సమాచార అధికారిగా పరిగణిస్తారు.

6. (1) ఈ చట్టం క్రింద సమాచారాన్ని కోరదలచుకున్న వారు ఇంగ్లీషులో లేక హిందీలో లేక స్థానిక అధికార భాషలో రాత పూర్వకంగా లేక ఎలక్ట్రానిక్ రూపంలో నిర్ణీత రుసుముతో పాటు తమ అభ్యర్ధనను ఈ క్రింద వారికి పంపించాల్సి ఉంటుంది.

(ఎ) కేంద్ర పౌర సమాచార అధికారికి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారికి లేక సంబంధిత అధికార యంత్రాంగానికి

(బి) తాము కోరుతున్న సమాచారం వివరాలను పేర్కొంటూ కేంద్ర పౌర సమాచార సహాయ అధికారికీ లేక రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారికీ, సమాచారం కోరుతున్న వారు లిఖిత అభ్యర్ధన ఇవ్వలేని పక్షంలో మౌఖికంగా వారు చేసిన అభ్యర్ధనను రాతలో పెట్టేందుకు కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి యుక్తమైన సహాయమంతా వారికి అందించాలి.

(2) సమాచారం కోరుతున్న దరఖాస్తుదారు ఎవరైనా అందుకు గల కారణం ఏమిటో వివరించాల్సిన అవసరం లేదు. తనకు కబురు చేసేందుకు అవసరమైన వివరాలు మినహా ఎలాంటి వ్యక్తిగత వివరాలు కూడా సమర్పించాల్సిన పనిలేదు.

(3) ఒక సమాచారం కోసం అధికార యంత్రాంగానికి ఒక దరఖాస్తు అందినపుడు

(1) ఆ సమాచారం మరో అధికార యంత్రాంగం దగ్గర ఉన్నప్పుడు, లేక

(2) ఆ సమాచారం మరో అధికార యంత్రాంగం పనులకు ఎక్కువగా సంబంధించినదయినపుడు, దరఖాస్తు అందుకున్న అధికార యంత్రాంగం ఆ దరఖాస్తునుగానీ, లేక రెండవ అధికార యంత్రాంగానికి పంపించి అలా పంపిన విషయాన్ని దరఖాస్తుదారునికి తెలియజెప్పాలి. ఆ దరఖాస్తును పంపడం వీలైనంత త్వరగా జరగాలి. అయితే దరఖాస్తు అందుకున్న నాటి నుంచి అయిదు రోజులు మించకూడదు.

7. (1) సెక్షన్ 6 క్రింద సమాచారం కోసం ఒక అభ్యర్ధన అందినప్పుడు కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి, సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (2), సెక్షన్6లోని సబ్ సెక్షన్ (3) నిబంధనలకు సంబంధించి వీలయినంత త్వరగా, అభ్యర్ధన అందిన నాటినుంచి 30 రోజులలోపు,

నిర్ణయించిన రుసుము చెల్లించిన దరఖాస్తుదారునికి ఆ సమాచారం అందించాలి., లేదా సెక్షన్లు 8, 9 నిర్దేశిస్తున్న కారణాల ప్రకారం అభ్యర్ధనను తిరస్కరిస్తున్నట్లు తెలియజెప్పాలి. దరఖాస్తుదారు కోరిన సమాచారం ఓ వ్యక్తి ప్రాణానికి లేక స్వేచ్ఛకు సంబంధించినదయితే అభ్యర్ధన అందిన 48 గంటలలోపు ఆ సమాచారం అందించాలి.

(2) సబ్ సెక్షన్ (1)లో నిర్దేశించిన కాలపరిమితి లోపు కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి కోసం అందిన అభ్యర్ధనపై నిర్ణయం ప్రకటించక పోయిన ట్లయితే ఆ అభ్యర్ధనను కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి తిరస్కరించినట్లు లెక్క.

(3) సమాచారాన్ని అందించడానికి అయ్యే ఖర్చు కోసం మరికొంత రుసుము వసూలు చేసి ఆ సమాచారం అందించాలని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి నిర్ణయించినట్లయితే, ఆ రుసుము చెల్లించాల్సిందిగా కోరుతూ సంబంధిత దరఖాస్తు దారునికి కబురు పంపాలి. ఆ కబురులో

(ఎ) దరఖాస్తు దారు కోరిన సమాచారం అందించేందుకు చెల్లించాల్సిన మరికొంత రుసుము వివరాలు ఉండాలి. సబ్‌సెక్షన్ (1) క్రింద నిర్ణయించిన రుసుము లెక్క ప్రకారం మొత్తం రుసుము ఏ విధంగా లెక్క వేసింటే తెలియజెపుతూ ఆ రుసుము డిపాజిట్ చెయ్యాల్సిందిగా కోరాలి. కబురు పంపిన రోజు నుంచి రుసుము డిపాజిట్ అయ్యే రోజు వరకూ పట్టిన వ్యవధిని సబ్ సెక్షన్ (1)లో పేర్కొన్న 30 రోజుల కాలపరిమితి నుంచి మినహాయించాలి.

(బి) రుసుముకు సంబంధించిన నిర్ణయం, సమాచారం అందించే పద్ధతి పున: పరి శీలనను కోరేందుకు దరఖాస్తుదారుకు ఉన్న హక్కును, అందుకు ఉన్న కాల పరి మితినీ, అనుసరించాల్సిన పద్ధతులనూ, అప్పీలు ఎవరి ముందు దాఖలు చేయాలో ఆ వివరాలను కూడా తెలియజెప్పాలి.

(4) ఈ చట్టం క్రింద ఒక రికార్డును గానీ, అందులో భాగాన్ని కాని దరఖాస్తుదారుకు చూపించాల్సి వచ్చినపుడు, ఆ దరఖాస్తుదారుకు అంగవైకల్యం ఉన్నపుడు, కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి ఆ వ్యక్తి ఆ సమాచారాన్ని పొందే విధంగా తనిఖీ చేసుకునేందుకు తగిన విధంగా సహాయం అందించాలి.

(5) సమాచారాన్ని అచ్చు రూపంలోనో, ఎలక్ట్రానిక్ రూపంలోనో అందించాల్సినపుడు, నిర్ణయించిన రుసుమును, సబ్ సెక్షన్ (6) కు లోబడి, దరఖాస్తుదారు చెల్లించాలి. సెక్షన్ 6 లోని సబ్ సెక్షన్ (1), సెక్షన్ 7 లోని సబ్ సెక్షన్లు (1), (5) నిబంధనల ప్రకారం ఆ నిర్ణయించిన రుసుము సహేతుకంగా ఉండాలి. సముచిత ప్రభుత్వం నిర్ణయించిన దాని ప్రకారం దారిద్ర్యరేఖ దిగువున ఉన్న వారి నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయరాదు.

(6) సబ్ సెక్షన్ (1) లో నిర్దేశించిన కాలపరిమితిలోపు సమాచారం ఇవ్వడంలో అధికార యంత్రాంగం విఫలమయిన సందర్భంలో సబ్ సెక్షన్ (5)లో ఉన్న ఏ మాటతోనూ నిమిత్తం లేకుండా దరఖాస్తుదారుకు ఆ సమాచారం ఉచితంగా అందించవలెను.

(7) కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి సబ్ సెక్షన్ (1) క్రింద ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు సెక్షన్ 11 క్రింద తృతీయపక్షం సమర్పించిన వాదనను పరిగణనలోకి తీసుకోవాలి.

(8) సబ్ సెక్షన్ (1) క్రింద ఒక అభ్యర్ధనను తిరస్కరించిన పక్షంలో కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి దరఖాస్తు దారుకు ఈ క్రింది విషయాలు తెలియజెప్పాలి.

(ఎ) అభ్యర్ధనను తిరస్కరించడానికి గల కారణాలు

(బి) తిరస్కరణపై అప్పీలు చేసుకునేందుకు ఉన్న కాలపరిమితి

(సి) అప్పీలు విచారించే అధికారి వివరాలు

(9) అధికార యంత్రాంగం వనరులను చాలా ఎక్కువ స్థాయిలో ఖర్చయ్యే సందర్భంలోనూ, ఆ రికార్డు భద్రత, రక్షణ ప్రమాదంలో పడుతుందన్న సందర్భంలో తప్ప దరఖాస్తుదారుడు అడిగిన రూపంలోనే సమాచారం అందించాలి.

8. (1) ఈ చట్టంలో ఉన్న దేనితోనూ నిమిత్తం లేకుండా ఈ క్రింది రకాల సమాచారాలను పౌరులకు అందించాల్సిన బాధ్యత లేదు.

(ఎ) భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రాతలపై ప్రతికూల ప్రభావం చూపించే సమాచారం దేశ భద్రత, వ్యూహాత్మక, వైజానిక, ఆర్థిక ప్రయోజనాలపై విదేశాలతో సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపించే సమాచారం, ఏదైనా నేరాన్ని ప్రేరేపించే సమాచారం.

(బి) ఫలానా సమాచారాన్ని ప్రకటించకూడదని ఏదైనా న్యాయస్థానం లేక ట్రిబ్యునల్ ఆదేశించి ఉన్న పక్షంలో అలాంటి సమాచారం. సమాచార ప్రకటన కోర్టు ధిక్కరణ క్రిందకు వస్తుందనుకుంటే అలాంటి సమాచారం.

(సి) సమాచారం వెల్లడి పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ హక్కులను ఉల్లంఘించేదయితే అలాంటి సమాచారం.

(డి) వాణిజ్యపరమైన గోప్యత, వ్యాపార రహస్యాలు, మేధోసంపత్తికి సంబంధించిన సమాచారం వెల్లడి వల్ల పోటీ రంగంలో తృతీయ పక్షానికి హాని కలిగేటట్లయితే అలాంటి సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారా

లను వెల్లడి చేయాల్సిందేనని సమర్థాధికారి భావించిన పక్షంలో మాత్రం వెల్లడి చేయవచ్చు.

(ఇ) విశ్వాసబద్ధమైన సంబంధం రీత్యా ఒక వ్యక్తికి అందుబాటులో ఉన్న సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాన్ని వెల్లడి చేయాల్సిందేనని సమర్థాధికారి భావించిన పక్షంలో దానిని కూడా వెల్లడి చేయవచ్చు.

(ఎఫ్) ఏదైనా విదేశీ ప్రభుత్వం నుంచి విశ్వాసబద్ధంగా అందిన సమాచారం.

(జి) ఏదైనా సమాచారం వెల్లడివల్ల ఏవ్యక్తి ప్రాణానికైనా లేక భౌతిక భద్రతకయినా హాని కలుగుతుందంటే అలాంటి సమాచారం చట్టాల అమలుకోసం, భద్రతా ప్రయోజనాల కోసం గోప్యంగా సమాచారం అందించిన లేక సహాయపడినా వారి గుర్తింపునకు దారి తీసే సమాచారం.

(హెచ్) దర్యాప్తు ప్రక్రియనూ, నేరస్థులను పట్టుకునేందుకూ, ప్రాసిక్యూట్ చేసేందుకూ అవరోధాలు కల్పించే సమాచారం.

(ఐ) మంత్రిమండలి, కార్యదర్శులు, ఇతర అధికారుల సమాలోచనల సహా క్యాబినెట్ పత్రాలు, మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలను, అందుకు గల కారణాలను, ఆ నిర్ణయాలకు ప్రాతిపదిక అయిన సమాచారాన్ని ఆ విషయం సంపూర్ణంగా ముగిసిన తర్వాత వెల్లడి చేయాల్సి ఉంటుంది. ఈ సెక్షన్‌లో నిర్దేశించిన మినహాయింపుల క్రిందకు వచ్చే సమాచారాన్ని మాత్రం వెల్లడి చేయరాదు.

(జె) ప్రజా కార్యకలాపాలు, ప్రజా ప్రయోజనాలతో నిమిత్తం లేని వ్యక్తి గత సమాచారం. వ్యక్తుల వ్యక్తిగత జీవితాలలోకి తొంగిచూసే అవాంఛనీయ అవకాశం కల్పించే సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారం వెల్లడి ఉచితమేనని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి లేక అప్పీలేట్ అధికారి భావిస్తే ఈ సమాచారాలను కూడా వెల్లడి చేయవచ్చు. పార్లమెంట్‌కు లేక రాష్ట్ర శాసనసభకు అందించదగిన ఎలాంటి సమాచారాన్నయినా ఏవ్యక్తికయినా అందించవచ్చు.

(2) అధికార రహస్యాలు చట్టం, 1992తో లేక సబ్ సెక్షన్ (1) ప్రకారం ఇవ్వదగిన మినహాయింపులతో ఎలాంటి నిమిత్తం లేకుండా, రక్షిత ప్రయోజనాలకు కలిగే హాని కన్నా ప్రజా ప్రయోజనాలకు కలిగే మేలు ఎక్కువని అధికార యంత్రాంగం భావించిన పక్షంలో అలాంటి సమాచారాన్ని వెల్లడి చేయవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1)లోని క్లాజులు (ఎ), (సి),(ఐ) లోని నిబంధనలకు సంబంధించి సెక్షన్ 6 క్రింద సమాచారం కోసం అభ్యర్థన అందిన రోజున 20 సంవత్సరాల ముందు సంభవించిన ఎలాంటి సంఘటన, విషయానికి సంబంధించిన సమాచారాన్ని అయిన కేంద్ర ప్రభుత్వ

నిర్ణయమే తుది నిర్ణయం అవుతుంది. ఈ చట్టంలో నిర్దేశించిన అప్పీళ్ళ అవకాశం దీనికి కూడా వర్తిస్తుంది.

9. సమాచారం అందించడం వలన రాజ్యానికి చెందినది కాకుండా ఒక వ్యక్తికి చెందిన కాపీరైట్ ఉల్లంఘన జరిగే పక్షంలో అలాంటి సమాచారం కోసం వచ్చిన అభ్యర్థనను కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి సెక్షన్ 8 లోని నిబంధనలకు భంగం కలుగకుండా తిరస్కరించవచ్చు.

10. (1) వెల్లడి నుంచి మినహాయింపు ఉన్న సమాచారం అన్న కారణంతో ఒక అభ్యర్థనను తిరస్కరించిన సందర్భంలో, ఈ చట్టంలోని నిబంధనలతో నిమిత్తం లేకుండా, మినహాయింపు పొందిన సమాచారం కాక ఆ రికార్డులో ఉన్న ఇతర సమాచారాన్ని విడదీసి చూపగలిగిన పక్షంలో అలాంటి సమాచారాన్ని అందించవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) క్రింద రికార్డులోని కొంత భాగాన్ని మాత్రమే వెల్లడి చేయాలని నిర్ణయించినపుడు కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి దరఖాస్తుదారుకు ఈ క్రింది విషయాలు తెలియజెపుతూ నోటీసు ఇవ్వాలి.

(ఎ) కోరిన రికార్డులో వెల్లడి నుంచి మినహాయింపు పొందిన భాగాన్ని విడదీసి మిగతా భాగాన్ని మాత్రమే వెల్లడి చేస్తున్న విషయం.

(బి) ఆ నిర్ణయానికి గల కారణాలు, నిర్ణయానికి ముందు పరిశీలనలో వెల్లడి అయిన అంశాలు, వాటికి సంబంధించిన విషయాలు.

(సి) నిర్ణయం తీసుకున్న వ్యక్తి పేరు, హోదా

(డి) ఈ వ్యక్తి నిర్ణయించిన రుసుము వివరాలు, దరఖాస్తుదారు చెల్లించాల్సిన రుసుము వివరాలు.

(ఇ) నిర్ణయం పున:పరిశీలన కోరేందుకు దరఖాస్తుదారు చెల్లించాల్సిన రుసుము వివరాలు. పున:పరిశీలన కోరేందుకు గల మార్గాలు. సెక్షన్ 19లోని సబ్ సెక్షన్ (1)క్రింద నియమితులైన సీనియర్ అధికారి లేక కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ వివరాలు. పున: పరిశీలన కోరేందుకు ఉన్న కాలపరిమితి, పద్ధతి ఇతర వివరాలు.

11. (1) తృతీయ పక్షానికి చెందిన సమాచారం లేక తృతీయ పక్షం అందించిన సమాచారం. దానిని గోప్యమైనదగా ఆ తృతీయ పక్షం భావిస్తున్నపుడు, అలాంటి సమాచారాన్ని చట్టం క్రింద చేయాలని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి భావించినపుడు, ఆ సమాచారం కోసం అభ్యర్ధన అందిన అయిదు తోజులలోగా కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర సమాచార అధికారి సదరు తృతీయ పక్షానికి ఆ అభ్యర్ధన గురించి రాతపూర్వకమైన నోటీసు ఇవ్వాలి. దరఖాస్తు దారు కోరిన రికార్డు

లేక సమాచారం, లేక అందులో కొంతభాగం వెల్లడి చేయాలని భావిస్తున్నట్లు తెలుపుతూ, అలా వెల్లడి చేయవచ్చో లేదో మౌఖికంగా గానీ, లిఖితపూర్వకంగా గానీ దాఖలు చేయాల్సిందిగా తృతీయ పక్షాన్ని ఆ నోటీసులో కోరాలి. సమాచారాన్ని వెల్లడి చేయాలన్న నిర్ణయం తీసుకునే ముందు తృతీయ పక్షం దాఖలును పరిగణనలోకి తీసుకోవాలి. చట్టం పరిరక్షిస్తున్న వాణిజ్య వ్యాపార రహస్యాలను మినహాయించి ఏదైనా సమాచారం వెల్లడి తృతీయ పక్షానికి కలిగించే హానికన్నా ప్రజా ప్రయోజనాలకు చేకూర్చే మేలు ఎక్కువని భావించినపుడు ఆ సమాచారాన్ని వెల్లడి చేయవచ్చు.

(2) సబ్ సెక్షన్ (1) క్రింద ఒక తృతీయ పక్షానికి నోటీసు ఇచ్చినపుడు, ఆ నోటీసు అందిన నాటినుంచి పదిరోజులలోగా సమాచారం వెల్లడి ప్రతిపాదనపై తమవాదన దాఖలు చేసేందుకు సదరు తృతీయ పక్షానికి అవకాశం ఇవ్వాలి.

(3) సెక్షన్ 6 క్రింద సమాచారం కోసం అభ్యర్ధన అందినపుడు, సబ్ సెక్షన్ (2) క్రింద తమ వాదన వినిపించేందుకు తృతీయ పక్షానికి అవకాశం ఇచ్చిన తర్వాత, అభ్యర్ధన అందిన నాటి నుంచి 40 రోజులలోపు, సెక్షన్ 7 లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రజాసమాచార అధికారి లేక రాష్ట్ర ప్రజా సమాచార అధికారి ఆ సమాచార అధికారి ఆ సముదాయాన్ని లేక రికార్డును లేక అందులో భాగాన్ని వెల్లడి చేయాలో వద్దో నిర్ణయించి తన నిర్ణయాన్ని నోటీసు ద్వారా తృతీయపక్షానికి తెలియజేయాలి.

(4) సబ్‌సెక్షన్ (3) క్రింద ఇచ్చిన నోటీసులో, ఆ నోటీసు అందుకున్న తృతీయపక్షానికి అందులోని నిర్ణయం పై సెక్షన్19 క్రింద అప్పీలుకు వెళ్ళేందుకు హక్కు ఉందని కూడా తెలియ పరచాలి.

## చాప్టర్ - III

## కేంద్ర సమాచార కమీషన్

12. (1) ఈ చట్టం క్రింద సంక్రమించిన అధికారులను వినియోగించేందుకు, అప్పగించిన కార్యాలను నిర్వహించేందుకు కేంద్ర సమాచార కమీషన్ అనే సంస్ధను కేంద్ర ప్రభుత్వం అధికార గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా స్ధాపిస్తుంది.

(2) కమీషన్‌లో క్రింది వారు ఉంటారు.

(ఎ) ప్రధాన సమాచార కమీషనర్

(బి) పదిమందికి మించకుండా అవసరమైన సంఖ్యలో కేంద్ర సమాచార కమీషనర్లు

(3) ప్రధాన సమాచార కమీషనర్‌ను, కేంద్ర సమాచార కమీషనర్లను ఒక కమిటీ సిఫారసు మేరకు రాష్ట్రపతి నియమిస్తారు. ఆ కమిటీలో క్రింది వారు ఉంటారు.

(ఎ) ప్రధానమంత్రి, కమిటీకి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు.

(బి) లోక్‌సభలో ప్రతిపక్షనేత

(సి) ప్రధానమంత్రి నామినేట్ చేసే ఒక కేంద్ర క్యాబినెట్ మంత్రి

(వివరణ ।। లోక్‌సభలో గుర్తింపు పొందిన ప్రతిపక్ష నాయకుడు లేని సందర్భంలో ప్రతిపక్ష పార్టీలలో అతిపెద్ద పార్టీ నాయకుడిని ప్రతిపక్షనేతగా పరిగణిస్తారు)

(4) కేంద్ర సమాచార కమీషన్ కార్యకలాపాల సాధారణ పర్యవేక్షణ, దిశానిర్దేశం, నిర్వహణ అధికారాలు ప్రధాన సమాచార కమీషనర్‌కు సంక్రమిస్తాయి. ఈ అధికారాల వినియోగంలో ప్రధాన సమాచార కమీషనర్‌కు కేంద్ర సమాచార కమీషనర్లు సహాయపడతారు. కేంద్ర సమాచార కమీషన్ ఈ చట్టం క్రింద స్వతంత్ర ప్రతిపత్తితో మరే అధికారానికి, ఆదేశాలకూ లోబడకుండా వినియోగించే అన్ని అధికారాలనూ, నిర్వహించే అన్ని పనులనూ కేంద్ర సమాచార కమీషనర్ వినియోగించవచ్చు, నిర్వహించవచ్చు.

(5) ప్రధాన సమాచార కమీషనర్, సమాచార కమీషనర్లు ప్రజా జీవనంలో సుప్రసిద్ధులై ఉండాలి. వారికి విశాలమైన విషయ పరిజ్ఞానం, చట్టం, శాస్త్ర సాంకేతిక రంగాలు, సామాజిక సేవ, మేనేజ్‌మెంట్, జర్నలిజం, ప్రసార మాధ్యమాలు, కార్యనిర్వహణ, పరిపాలనలో అనుభవం ఉండాలి.

(6) ప్రధాన సమాచార కమీషనర్ లేక సమాచార కమీషనర్ పార్లమెంట్ సభ్యులు గానీ, రాష్ట్రాల లేక కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభ సభ్యులు గానీ అయి ఉండరాదు. ఆర్థికంగా లాభం చేకూరే ఏ ఇతర పదవిలోనూ ఉండరాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం ఉండకూడదు. ఏ ఇతర వ్యాపారాన్ని గానీ, వృత్తిని కానీ నిర్వహిస్తూ ఉండకూడదు.

(7) కేంద్ర సమాచార కమీషన్ కేంద్ర కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ముందుగా ఆమోదం పొందిన తర్వాత కేంద్ర సమాచార కమీషన్ ఇండియాలోని ఇతర ప్రాంతాలలో కార్యాలయాలు నెలకొల్పవచ్చు.

13. (1) ప్రధాన సమాచార కమీషనర్ పదవీ స్వీకారం చేసిన నాటినుంచీ అయిదేళ్ళపాటు పదవిలో ఉంటారు. ప్రధాన సమాచార కమీషనర్ పునర్నియమాకానికి అవకాశం లేదు. ఏ సమాచార కమీషనర్ కూడా 65 ఏళ్ళ వయస్సు వచ్చిన తర్వాత పదవిలో ఉండేందుకు వీలు లేదు.

(2) ప్రతి సమాచార కమీషనర్ పదవి చేపట్టిన నాటి నుంచి అయిదేళ్ళపాటు, లేక 65 ఏళ్ళ వయస్సు వచ్చే వరకూ, ఏది ముందయితే అంతవరకూ పదవిలో ఉంటారు. పదవీ విరమణ తర్వాత పునర్నియమాకానికి అవకాశం లేదు. ఈ సబ్ సెక్షన్ క్రింద పదవీ విరమణ చేసి ఏ సమాచార కమీషనర్‌కు అయినా సెక్షన్ 12, సబ్‌సెక్షన్ (3)లో నిర్దేశించిన విధంగా ప్రధాన సమాచార కమీషనర్‌గా నియామకం పొందే అర్హత ఉంటుంది. ఆ

విధంగా ప్రధాన సమాచార కమీషనర్‌గా నియామకం పొందిన సమాచార కమీషనర్ ఈ రెండు పదవులలోనూ కలిపి అయిదేళ్ళకు మించి పదవిలో ఉండరాదు.

(3) ప్రధాన సమాచార కమీషనర్ లేక సమాచార కమీషనర్ పదవిలో ప్రవేశించే ముందు రాష్ట్రపతి ఎదుటగానీ, ఈ పనికోసం రాష్ట్రపతి నియమించిన మరో వ్యక్తిముందుగానీ మొదటి షెడ్యూలులో పొందుపరిచిన పద్ధతిలో పదవీ ప్రమాణ స్వీకారం చేయాలి.

(4) ప్రధాన సమాచార కమీషనర్ లేక సమాచార కమీషనర్ ఎప్పుడయినా గానీ స్వదస్తూరితో రాష్ట్రపతికి లేఖ రాసి పదవికి రాజీనామా సమర్పించవచ్చు సెక్షన్ 14 లో నిర్దేశించిన రీతిలో ప్రధాన సమాచార కమీషనర్‌ను లేక సమాచార కమీషనర్ నూ పదవి నుండి తొలగించవచ్చు.

(5) వేతనాలు, అలవెన్సులు, ఇతర సర్వీసు నియమ నిబంధనలు

(ఎ) ప్రధాన సమాచార కమీషనర్‌కు ప్రధాన ఎన్నికల కమీషనర్‌తో సమానంగా ఉంటాయి.

(బి) సమాచార కమీషనర్‌కు ఎన్నికల కమీషనర్‌తో సమానంగా ఉంటాయి. ప్రధాన సమాచార కమీషనర్ , సమాచార కమీషనర్ నియామకం పొందిన సమయంలో, గతంలో కేంద్ర ప్రభుత్వం క్రింద లేక రాష్ట్ర ప్రభుత్వం క్రింద చేసిన సర్వీసుకు పెన్షన్ తీసుకుంటున్నట్లయితే (వికలాంగులకు, గాయపడిన వారికి ఇచ్చే పెన్షన్ కాకుండా) ఒకేసారి చెల్లింపుకోసం మార్పిడి చేసుకున్న పెన్షన్, గ్రాట్యూటీ మినహా ఇతర పదవీ విరమణ లాభాలతో సమానమైన పెన్షన్ సహా ఆ మొత్తాన్ని వేతనం నుండి మినహాయిస్తారు. ప్రధాన సమాచార కమీషనర్ , సమాచార కమీషనర్ తమ నియామకం సమాయంలో, గతంలో, కేంద్ర చట్టాల క్రింద లేక రాష్ట్ర చట్టాల క్రింద ఏర్పాటయిన కార్పోరేషన్లలో చేసిన సర్వీసుకూ, లేక కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంలోని లేక నియంత్రణలోని ప్రభుత్వ కంపెనీలలో చేసిన సర్వీసుకు పదవీ విరమణ లబ్ధిపొందుతున్నట్లయితే ఆ లబ్ధికి సమానమైన పెన్షన్ మొత్తాన్ని మినహాయించి వేతనం చెల్లిస్తారు. ప్రధాన సమాచార కమీషనర్, సమాచార కమీషనర్ల నియామకం తర్వాత వారి వేతనాలు, అలవెన్సులు, సర్వీసు నియమ నిబంధనలను వారికి నష్టం కలిగించే రీతిలో మార్చడం జరుగదు.

(6) ఈ చట్టం క్రింద నిర్వహించాల్సిన కార్యాలను సమర్ధవంతంగా నిర్వహించడం కోసం అవసరమైన అధికారులనూ, ఉద్యోగులనూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన సమాచార కమీషనర్ కూ, సమాచార కమీషనర్లకూ అందిస్తుంది. ఆ అదికారులకూ, ఉద్యోగులకూ చెల్లించాల్సిన వేతనాలు, అలవెన్సులు విషయంలో, సర్వీసు నియమ నిబంధనల విషయంలో నిర్ణీత పద్ధతిలో వ్యవహరిస్తారు.

14. (1) సబ్ సెక్షన్ (3)లోని నిబంధనలకు లోబడి ప్రధాన సమాచార కమీషనర్‌నూ, లేక ఏ సమాచార కమీషనర్‌నయినా, నిరూపిత అనుచిత ప్రవర్తన, అశక్తత కారణాలతో ఒక్క రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా మాత్రమే పదవి నుంచి తొలగించవచ్చు. రాష్ట్రపతి సూచన మేరకు సుప్రీంకోర్టు విచారణ జరిపి అనుచిత ప్రవర్తన లేక అశక్తత కారణంతో ప్రధాన సమాచార కమీషనర్‌ను, లేక సమాచార కమీషనర్‌ను పదవి నుంచి తొలగించవచ్చని నివేదించిన తర్వాత రాష్ట్రపతి ఆ ఉత్తర్వు జారీ చేయాలి.

(2) సబ్ సెక్షన్ (1) క్రింద ప్రధాన సమాచార కమీషనర్ లేక సమాచార కమీషనర్‌పై విచారణకు సుప్రీంకోర్టుకు సూచించిన తర్వాత, ఆ విచారణ జరుగుతున్న సమయంలో సదరు ప్రధాన సమాచార కమీషనర్ లేక సమాచార కమీషనర్‌కు సుప్రీంకోర్టు నివేదిక అంది ఉత్తర్వు జారీ చేసేంతవరకూ రాష్ట్రపతి సస్పెండ్ చేయవచ్చు. అవసరం అనకున్న పక్షంలో కార్యాలయంలోకి ప్రవేశించకుండా నిషేదించవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా ప్రధాన సమాచార కమీషనర్‌ను లేక సమాచార కమీషనర్‌ను రాష్ట్రపతి తన ఉత్తర్వుల ద్వారా ఈ క్రింది కారణాలతో పదవి నుంచి తొలగించవచ్చు.

(ఎ) దివాలా తీసినట్లు నిర్ణయమైనప్పుడు

(బి) ఏదైనా నేర నిరూపణ జరిగి, ఆ నేరం నీతిబాహ్యమైనదని రాష్ట్రపతి భావించినపుడు

(సి) పదవీ కాలంలో తన విధి నిర్వహణతో సంబంధంలేని ఇతర పనులు ఆర్థిక లాభం కోసం చేసినపుడు.

(డి) శారీరకంగా లేక మానసికంగా దుర్బలులై పదవిలో కొనసాగేందుకు పనికిరాకుండా పోయారని రాష్ట్రపతి భావించినపుడు

(ఇ) ప్రధాన సమాచార కమీషనర్ లేక సమాచార కమీషనర్ తమ విధి నిర్వహణకు నష్టం చేకూర్చే అవకాశం ఉన్న ఆర్థిక ప్రయోజనాలనూ, ఇతరత్రా ప్రయోజనాలనూ పొందినపుడు.

(4) కేంద్రప్రభుత్వం, లేక దాని తరపున చేసుకున్న ఏ ఒప్పంద, కాంట్రాక్టులోనయినా ప్రధాన సమాచార కమీషనర్, లేక ఏ సమాచార కమీషనర్ అయినా ఏ తరహాలోనయినా ఆసక్తి చూపించినా, కల్పించుకున్నా సబ్ సెక్షన్ (1) లో పేర్కొన్న అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్లు లెక్క. ఏదయినా ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ లాభాలు, ఆదాయాలు, రాబడలలో సభ్యుడిగా కాక మరో విధంగా పాలు పంచుకున్న సందర్భం కూడా అనుచిత ప్రవర్తన క్రిందకు వస్తుంది.

# చాప్టర్ - IV
# రాష్ట్ర సమాచార కమీషన్

15. (1) ఈ చట్టం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించేందుకూ, అప్పగించిన కార్యాలను నిర్వహించేందుకు (రాష్ట్రంపేరు) సమాచార కమీషన్ అనే సంస్థను రాష్ట్రప్రభుత్వం అధికార గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా స్థాపిస్తుంది.

(2) రాష్ట్ర సమాచార కమీషన్‌లో క్రింది వారు ఉండారు.

(ఎ) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్

(బి) పది మందికి మించకుండా అవసరమైన సంఖ్యలో రాష్ట్ర సమాచార కమీషనర్లు

(3) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌ను, రాష్ట్ర సమాచార కమీషనర్లనూ ఒక కమిటీ సిఫారసు మేరకు గవర్నర్ నియమిస్తారు. ఆ కమిటీలో క్రిందివారు ఉంటారు.

(ఎ) ముఖ్యమంత్రి, కమిటీకి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు.

(బి) శాసనసభలో ప్రతిపక్షనేథ

(సి) ముఖ్యమంత్రి నామినేట్ చేసే ఒక రాష్ట్ర క్యాబినెట్ మంత్రి

( **వివరణ** : శాసనసభలో గుర్తింపు పొందిన ప్రతిపక్ష నాయకుడు లేని సందర్భంలో ప్రతిపక్ష పార్టీలలో అతిపెద్ద పార్టీ నాయకుడిని ప్రతిపక్షనేతగా పరిగణిస్తారు.)

(4) రాష్ట్ర సమాచార కమీషన్ కార్యకలాపాల సాధారణ పర్యవేక్షణ, దిశానిర్దేశం నిర్వహణ అధికారాలు రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌కు సంక్రమిస్తాఇ. ఈ అధికారాల వినియోగంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌కు రాష్ట్ర సమాచార కమీషనర్లు సహాయ పడతారు. రాష్ట్ర సమాచార కమీషనర్‌కు రాష్ట్ర సమాచార కమీషనర్లు సహాయ పడతారు.రాష్ట్ర సమాచార కమీషన్ ఈ చట్టమ క్రింద స్వతంత్ర ప్రతిపత్తితో మరే అధికారినికి,ఆదేశాలకు లోబడకుండా వినియోగించే అన్ని అధికారాలునూ, నిర్వహించే అన్ని పనులునూ రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ వినియోగించవచవచ్చు, నిర్వహించవచ్చు.

(5) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్,రాష్ట్ర సమాచార కమీషన్లు ప్రజా జీవనంలో సుప్రసిద్ధులై ఉండాలి.వారికి విశాలమైన విషయ పరిజా చట్టం,శాస్త్ర సాటంకేతిక రంగాలు,సామాజిక సేవ,మానేజిమెంట్, జర్నలిజం, ప్రసార మాధ్యమాలు,కార్యనిర్వహణ, పరిపాలనలో అనుభవం ఉండాలి.

(6) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషన్లు,పార్లమెంట్ సభ్యులుగానీ అయి ఉండరాదు.ఆర్థికంగా లాభం చేకూరే ఏ ఇతర పదవిలోనూ ఉండరాదు .ఏరాజకీయా పార్టీతోను సంబంధం ఉండరాదు.ఏ ఇతర వ్యాపారాన్ని కనీ ,వృత్తినీ కానీ నిర్వహిస్తు

ఉండకూడదు.

(7) రాష్ట్ర సజమాచార కమీషనర్ కేంద్ర కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వం అధికార గెజిట్‌లో ప్రకటించిన చోట ఏర్పాటవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముందుగాఆమోదం పొందిన తర్వాత రాష్ట్ర సమాచార కమీషన్ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కార్యాలయాలు నెలకొల్పవచ్చు.

16(1) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ పదవీ స్వీకారం చేసిన నాటి నుంచి అయిదేళ్ళపాటు పదవిలో ఉంటారు. రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ పునర్నియామానికి అవకాశం లేదు. ఏ రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ అయినా 65 ఏళ్ళ వయస్సు నిండిన తర్వాత పదవిలో ఉండేందుకు వీలుకాదు.

(2) ప్రతి రాష్ట్ర సమాచార కమీషనర్ పదవి చేపట్టినప్పటినుంచి అయిదేళ్ళ పాటు,లేక 65 ఏళ్ళ పాటు వయస్సు వచ్చే వరకూ ఏది ముందయితే అంతవరకూ పదవిలో ఉంటారు. పదవీ విరమణ తర్వాతా పునర్నియామకానికి అవకాశం లేదు. ఈ సబ్ సెక్షన్ క్రింద పదవీ విరమణ చేసే ఏ రాష్ట్ర సమాచార కమీషనర్‌కు అయినా సెక్షన్ 15 లోని, సబ్ సెక్షన్ (3)లో నిర్దేశించిన విధంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌గా నియామకం పొందే అర్హత ఉంటుంది. ఆ విధంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌గా నియామకం పొందిన రాష్ట్ర సమాచార కమీషనర్ ఈ రెండు పదవులలోనూ కలిపి అయిదేళ్ళకు మించి పదవిలో ఉండరాదు.

(3) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్ పదవిలో ప్రవేశించే ముందు గవర్నర్ ఎదుటగానీ. ఈ పనికోసం గవర్నర్ నియమించిన మరో వ్యక్తి ముందు గానీ మొదటి షెడ్యూలులో పొందుపరిచిన పద్ధతిలో పదవీ ప్రమాణ స్వీకారం చేయాలి.

(4) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్ ఎప్పుడయినాగానీ స్వదస్తూరితో గవర్నర్‌కు లేఖ రాసి పదవికి రాజీనామా సమర్పించవచ్చు. సెక్షన్ 17లో నిర్దేశించిన రీతిలో రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్‌నూ పదవి నుండి తొలగించ వచ్చు.

(5) వేతనాలు,ఎలవెన్సులు, ఇతర సర్వీసు నియమ నిబంధనలు.

(ఎ) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ ప్రధాన ఎన్నికల కమీషనర్‌తో సమానంగా ఉంటాయి.

(బి) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమానంగా ఉంటాయి. రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్,రాష్ట్ర సమాచార కమీషనర్ నియామకం పొందిన సమయంలో, గతంలో కేంద్ర ప్రభుత్వం క్రింద లేక రాష్ట్ర ప్రభుత్వం క్రింద చేసిన సర్వీసుకు పెన్షన్ తీసుకుంటున్నట్లయితే (వికలాంగులకు, గాయపడిన వారికీ ఇచ్చే పెన్షన్ కాకుండా) ఒకేసారి చెల్లింపు కోసం మార్పిడి చేసుకున్న పెన్షన్, గ్రాట్యుటీ మినహా ఇతర పదవీ విరమణ లాభాలతో సమానమైన పెన్షన్ సహా ఆ మొత్తాన్ని వేతనం నుండి మినహాయిస్తారు. రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్,రాష్ట్ర సమాచార కమీషనర్

తమ నియామకమ సమయంలో, గతంలో,కేంద్ర చట్టాల క్రింద ఏర్పాటయిన కార్పోరేషన్లలో చేసిన సర్వీసుకూ లేక కేంద్రప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంలోని లేక నియంత్రణలోని ప్రభుత్వ కంపెనీలలో చేసిన సర్వీసుకు పదవీ విరమణ లబ్ధి పొదుతున్నట్లయితే ఆ లబ్ధికి సమానమైన పెన్షన్ మొత్తాన్ని మినహాయించి వేతనం చెల్లిస్తారు. రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్,రాష్ట్ర సమాచార కమీషనర్ల నియామకం తర్వాత వారి వేతనాలు, ఎలవెన్సులు,సర్వీసు నియమ నిబంధనలను వారికి నష్టం కలిగించే రీతిలో మార్చడం జరగదు.

(6) ఈ చట్టం క్రింద నిర్వహించాల్సిన కార్యాలను సమర్ధవంతంగా నిర్వహించడం కోసం అవసరమైన అధికారులనూ, ఉద్యోగులనూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రధాన కమీషనర్‌కూ,రాష్ట్ర సమాచార కమీషనర్లకూ అందిస్తుంది. ఆ అధికారులకూ, ఉద్యోగులకూ చెల్లించాల్సిన వేతనాలు ఎలవెన్సులు విషయంలో నిర్ణీత పద్ధతిలో వ్యవహరిస్తారు.

17(1) సబ్ సెక్షన్ (3)ల ఓని నిబంధనలకు లోబడి ప్రధాన సమాచార కమీషనర్‌నూ,లేక ఏ సమాచార కమీషనర్‌నయినాఇ నిరూపిత అనుచిత ప్రవర్తన,అ శక్తత కారణాలతో ఒక్క గవర్నర్ ఉత్తర్వు ద్వారా మాత్రమే పదవి నుంచి తొలగించవచ్చు. గవర్నర్ సూచన మేరకు సుప్రీంకోర్టు విచారణ జరిపి అనుచిత ప్రవర్తన లేక అశక్తత కారణంతో రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌ను, లేక రాష్ట్ర సమాచార కమీషనర్‌ను పదవినుండి తొలగించవచ్చని నవేదించిన తర్వాత గవర్నర్ ఆ ఉత్తర్వు జారీచేయాలి

(2) సబ్ సెక్షన్ (1) క్రింద రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్‌పై విచారణకు సుప్రీంకోర్టును కోరిన తర్వాత, ఆ విచారణ జరుగుతున్న సమయంలో చదరు రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్‌కు సుప్రీం కోర్టు నివేదిక అంది ఉత్తర్వుజారీ చేసేంతవరకూ గవర్నర్ సస్పెండ్ చేయవచ్చు. అవసరం అనుకున్న పక్షంలో కార్యాలయంలోకి ప్రవేశించకుండా నిషేదించవచ్చు.

(3) సబ్ సెక్షన్ (1) లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌ను లేక రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌ను లేక రాష్ట్ర సమాచార సమీషనర్‌ను గవర్నర్ తన ఉత్తర్వుల ద్వారా ఈ క్రింది కారణాలతో పదవి నుంచి తొలిగించవచ్చు.

(ఎ) దివాలా తీసినట్లు నిర్ణయమైనప్పుడు

(బి) ఏదైనా నేర నిరూపణ జరిగి, ఆ నేరం నీతిబాహ్యమైనదని గవర్నర్ భావించినపుడు.

(సి) పదవీ కాలంలో తన విధి నిర్వహణతో సంబంధంలేని ఇతర పనులు ఆర్థిక లాభం కోసం చేసినపుడు.

(డి) శారీరకంగా లేక మానసికంగా దుర్భలులై పదవిలో కొన సాగేందుకు పనికిరాకుండా పోయారని గవర్నర్ భావించినపుడు

(ఇ) రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్ తమ విధి నిర్వహనకు నష్టం చేకూర్చే అవకాశం ఉన్న ఆర్ధిక ప్రయోజనాలనూ,ఇతరత్రా ప్రయోజనాలనూ పొందినపుడు

(4) కేంద్ర ప్రభుత్వం, లేక దాని తరుపున చేసుకున్న ఏ ఒప్పంద,కాంట్రాక్టు లోనయినా రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్ అయినా ఏ తరహాలోనయినా ఆసక్తి చూపించినా,కల్పించు కున్నా సబ్ సెక్షన్ (1) లో పెర్కొన్న అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్లు లేక ఏదయినా ఇన్‌కార్పోరేటెడ్ కంపెనీ లాభాలు, ఆదాయాలు,రాబడులలో సభ్యుడిగా కాక మరో విధంగా పాలు పంచుకున్న సందర్భం కూడా అనుచిత ప్రవర్తన క్రిందకు వస్తుంది.

# చాప్టర్ - IV

## సమాచార కమీషన్ల అధికారాలు, విధులు

## అప్పీలు,జరిమానాలు

18. (1) ఈ చట్టంలోని నిబంధనలకు లోబడి ఏ వ్యక్తి అయినా ఫిర్యాదు స్వీకరించి విచాఅణ జరపడం కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ విధి. ఆ ఫిర్యాదుల సందర్భాలు

(ఎ) కేంద్ర పౌర సమాచార అదికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి నియామకం జరిగిన కారణంగా సమాచారం కోసం అభ్యర్ధన అందించలేని పక్షంలో,కేంద్ర పౌర సమాచార సహాయ అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారి సమాచారం కోసం వచ్చిన ధరఖాస్తునో,అప్పీలౌనో స్వీకరించకుండా,దీనిని కేంద్ర పౌర సమాచార సహాయ అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార సహాయ అధికారి లేక సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (1) లో పేర్కొన్న సీనియర్ అధికారి లేక కేంద్రసమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్‌కు పంపని పక్షంలో.

(బి) ఈ చట్టం క్రింద అభ్యర్ధించిన సమాచారాన్ని అందించేందుకు నిరాకరించిన పక్షంలో

(సి) ఈ చట్ట క్రింద సమాచారం కోసం ఇచ్చిన అభ్యర్ధనకు నిర్ధేశించిన కాలపరిమితిలోగా జవాబు రాని పక్షంలో

(డి) సమాచార కోసం చెల్లించాల్సి వచ్చిన రుసుము సహేతుకంగా లేదని ధరఖాస్తుదారు భావించిన పక్షంలో

(ఇ) ఈ చట్టం క్రింద తనకు అసంపూర్తిగా,తప్పుదోవ పట్టించే విధంగా, తప్పుడు సమాచారం అందించారని దారఖాస్తుదారు భావించిన పక్షంలో

(ఎఫ్) ఈ చట్ట క్రింద సమాచారాన్ని కోరడం, రికార్డులను అందు బాటులో ఉంచడానికి సంబంధించిన మరే ఇతర విషయాలలో నయినా

(2) ఫిర్యాదు విచారించేందుకు తగిన కారణాలు ఉన్నాయని కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ భావించిన పక్షంలో దాని పై విచారణకు ఆదేశించవచ్చు.

(3) ఈ సెక్షన్ క్రింద ఏ విషయంలోనయినా విచారణ జరిపేటప్పుడు కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్‌కు సివిల్ ప్రొసీజర్ కోడ్,1908 క్రింద ఏ దావానయినా విచారించేప్పుడు సివిల్ కోర్టుకు ఎలాంటి అధికారాలు ఉంటాయో ఈ క్రింది వాటికి సంబంధించి అలాంటి అధికారాలు ఉంటాయి.

(ఎ)వ్యక్తులకు సమన్లు జారీ చేసి వారు హాజరు అయ్యేటట్లు చేయడం. మౌఖికంగా లే

లిఖిత పూర్వకంగా వారు సాక్ష్యం ఇచ్చేట్లు చేయడం. పత్రాలు లేక ఇతర వస్తువులను సమర్పించేట్లు చేయడం.

(బి) పత్రాలు వెలికితీసి వాటిని తనిఖీ చేయడం

(సి) అఫిడవిట్ రూపంలో వాంగ్మూలం స్వీకరించడం.

(డి) ఏ కోర్టు నుంచి అయినా లేక కార్యాలయం నుంచి అయినా ప్రభుత్వ రికార్డులు, లేక వాటి కాపీలను తెప్పించడం.

(ఇ) సాక్షులను విచారించేందుకు లేక పత్రాలు పరిశీలించేందుకు సమన్లు జారీ చేయడం.

(ఎఫ్) నిర్ణయించిన విధంగా మరే ఇతర విషయమయినా

(4) పార్లమెంట్ లే రాష్ట్ర శాసనసభలు చేసిన ఏ ఇతర చట్టంలోని నిబంధనలు అడ్డుగా ఉన్నప్పటికి,కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ ఈ చట్టం క్రింద ఒక ఫిర్యాదు పై విచారణ జరుపుతున్న సందర్భంలో, అధికార యంత్రాంగం నియంత్రణలో ఉండి ఈ చట్టం వర్తించే ఏ రికార్డు నయినా పరిశీలించవచ్చు. అలాంటి రికార్డులను ఏ కారణంతోనయినా సమాచార కమీషన్ ముందు ఉంచకపోవడం కుదరదు.

19 (1) సెక్షన్ 7లోని సబ్ సెక్షన్ (1) లేక సబ్ సెక్షన్ (3) లోని క్లాజు (ఎ) లో నిర్దేశించిన కాల పరిమితిలోగా జవబు దొరికని వ్యక్తి ఎవరైనా, లేక కేంద్ర పౌర సమాచార అధికారి లేదా రాష్ట్ర పౌర సమాచార అధికారి తీసుకున్న నిర్ణయంతో అసంతృప్తి చెందిన వారైనా ఆ కాలపరిమితి ముగింపు తరువాత లేక నిర్ణయం అందిన తరువాత 30 రోజులలోగా అప్పీలు చేసుకోవచ్చు.కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారికి, సంబంధిత అధికారి యంత్రాంగంలో సీనియర్ హొదాలో ఉన్న అధికారికి ఆ అప్పిలును నివేదించాలి. 30 రోజుల గడువు ముగిసిన తర్వాత అప్పీలు వచ్చిన సంధర్భంలో ఆ ఆలస్యానికి తగిన కారణాలు ఉన్నాయని ఆ సీనియర్ అధికారి భావించిన పక్షంలో ఆ అప్పీలును స్వీకరించవచ్చు.

(2) కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి సెక్షన్ 11 క్రింద తృతీయపక్షానికి చెందిన సమాచారన్ని వెల్లడి చేయాలని నిర్ణయించిన సందర్భంలో ఆ నిర్ణయం వెలువడిన 30 రోజులలోగా అప్పీలు చేయాలి.

(3) సబ్ సెక్షన్ (1) క్రింద వచ్చిన నిర్ణయంపై రెండవసారి అప్పీలు చేయదలిస్తే ఆ నిర్ణయం తీసుకున్న ఉండాల్సిన తేదీ నుంచికానీ నిర్ణయం అందిన రోజు నుంచి కానీ 90 రోజులలోగా కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ ముందు అప్పీలుకు వెళ్ళవచ్చు. 90 రోజుల గడువు దాటి రెండవ అప్పీలు వచ్చిన సందర్భంలో ఆ ఆలస్యానికి తగిన కారణం ఉందని కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ భావించిన పక్షంలో దానిని స్వీకరించవచ్చు.

(4) కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర సమాచార అధికారి నిర్ణయంపై వచ్చిఇన అప్పీలు తృతీయపక్షానికి చెందిన సమాచారానికి సంబంధించినదయితే కేంద్ర సమాచార కమీషన్ ఆ తృతీయ పక్షానికి తమ వాదన వినిపించుకునేందుకు తగిన అవకాశం ఇవ్వాలి.

(5) ఏ అప్పీలు విచారణలోనయినా అభ్యర్ధనను తిరస్కరించడం న్యాయ బద్ధమేనని నిరూపించాల్సిన బాధ్యత ఆ తిరస్కరించిన అధికారి యంత్రాంగంపైనే ఉంటుంది.

(6) సబ్ సెక్షన్ (1) లేక సబ్ సెక్షన్ (2) క్రింద వచ్చిన అప్పీళ్ళను అవి అందిన తర్వాత 30 రోజులలోగా పరిష్కరించాలి. ఈ కాలపరిమితి పొడిగించాల్సి వస్తే అప్పీలు దాఖలయిన నాటి నుంచి మొత్తం 45 రోజులలోగా అప్పీలును పరిష్కరించాలి. ఆ పొడిగింపునకు గల కారణాలను రాతపూర్వకంగా నమోదు చేయాలి.

(7) కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ వెలువరించిన నిర్ణయాలకు తప్పని సరిగా అందురూ కట్టుబడాలి.

(8) కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్‌కు ఈ క్రింది నిర్ణయాధికారాలు ఉన్నాయి.

(ఎ) ఈ చట్టంలోని నిబంధనలు అమలు జరిపేందుకు అవసరమైన ఏవైనా చర్యలు తీసుకోవల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించడం,ఆ చర్యలలో ఈ క్రిందివి కూడా భాగాలు

(1) ఎవరైనా కోరిన పక్షంలో ఒక ప్రత్యేకమైన రూపంలో సమాచారం అందుబాటులో ఉంచడం.

(2) కేంద్ర సమాచార అధికారి లేక రాష్ట్ర సమాచార అధికారిని నియమించడం.

(3) నిర్ధిష్టమైన సమాచారాన్ని లేక కొన్ని విభాగాల సమాచారాన్ని ప్రచురించడం.

(4) రికార్డుల నిర్వహణ, మేనేజ్ మెంట్,విధ్వంసానికి సంబంధించి అనుసరిస్తున్న పద్ధతులలో కొన్ని అవసరమైన మార్పులు చేయడం.

(5) అధికార యంత్రాంగంలోని అధికారులకు సమాచార హక్కు పై శిక్షణ ఇచ్చే సదుపాయాలను హెచ్చించడం.

(6)సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ (1),క్లాజు (బి) అమలుపై వార్షిక నివేదిక రూపొందించడం.

(బి) ఫిర్యాదుదారుకు కలిగిన నష్టాన్ని కానీ ఇతర కష్టాన్ని కానీ పరిహారం ద్వారా పూడ్చాల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించడంఈ

(సి) ఈ చట్టంలో నిర్ధేశించిన విధంగా జరిమానాలు విధించడం.

(డి) దరఖాస్తును తిరస్కరించడం

(9) కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ తన నిర్ణయాన్ని, అప్పీలు అవకాశం

ఉంటే ఆ వివరాలతో సహా ఫిర్యాదుదారులకు,అధికార యంత్రాంగానికీ నోటీసు ద్వారా తెలియపరచాలి.

(10) ఫిర్యాదుపై లేక అప్పీలు పై కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ నిర్ణయం తీసుకునే సమయంలో,కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి సరైన కారాణం లేకుండా దరాఖాస్తును స్వీకరించలేదని భావించినా, తగిన కారణం లేకుండా సెక్షన్ 7లోని సబ్ సెక్షన్ (1) క్రింద నిర్దేశించిన కాలపరిమితిలోపు సమాచారం అందించలేదని భావించలేదని భావించినా, సమాచారం కోసం అభ్యర్ధనను దురుద్దేశంతో తిరస్కరించారని భావించినా, లేక తెలిపి కూడా తప్పుడు, అసంపూర్తి,తప్పుదోవ పట్టించే సమాచారం అందించారని భావించినా,అభ్యర్ధనలో కోరిన సమాచారాన్ని ధ్వంసం చేశారని భావించినా, మరే విధంగానయినా సమాచారం అందకుండా అడ్డుపడ్డారని భావించినా,ధరఖాస్తును స్వీకరించేంత వరకూ లేక సమాచారం అందించేంత వరకూ రోజుకు 250 రూపాయల చొప్పున జరిమానా విధించవచ్చు.మొత్తం మీద ఆ జరిమానా 25 వేల రూపాయలు మించకూడదు.జరిమానా విధించే ముందు కేంద్ర పౌర సమాచార అధికారికి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారికి తమ వాదన వినిపించేందుకు తగిన అవకాశం ఇవ్వాలి.తాను సహేతుకంగా,జాగ్రత్తగానే వ్యవహరించానని నిరూపించుకునే బాధ్యత కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి పైనే ఉంటుంది.

(2) ఫిర్యాదు పై లేక అప్పీలుపై నిర్ణయం తీసుకునే సమయంలో కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి సరైన కారణం లేకుండా పదే పదే దరఖాస్తును స్వీకరించలేదని,లేక సెక్షన్ 7 లోని సబ్ సెక్షన్ (1) క్రింద నిర్దేశించిన కాలపరిమితిలోపు సమాచారాన్ని అందించలేదనీ కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ భావించిన పక్షంలో,లేక సమాచారం కోసం అభ్యర్ధనను దురుద్ధేశంతో తిరస్కరించారని భావించినా, లేక తెలిసికూడా తప్పుడు, అసంపూర్తి, తప్పుదోవ పట్టించే సమాచారం అందించారని భావించినా,అభ్యర్ధనలో కోరిన సమాచారాన్ని ధ్వంసం చేశారని భావించినా, మరే విధంగానయినా సమాచారం అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి పై వారికి వర్తించే సర్వీసు నిబంధనాల క్రింద క్రమ శిక్షణా చర్య తీసుకోవాల్సిందిగా సిఫారుసు చేయాలి.

# చాప్టర్ - VI

## ఇతరత్రా నిబంధనలు

21. ఈ చట్టం క్రింద లేక ఈ చట్టం క్రింద రూపొందిచన రూల్స్ క్రింద మంచి చేస్తున్నానన్న నమ్మకంతో ఎవరేం చేసినా, చేసేందుకు ఉదేశించినా అందుకు వారిపై ఎలాంటి దావాలు వేయడం,ప్రాసిక్యూట్ చేయడం,చట్టపరమైన చర్యలు తీసుకోవడం కుదరదు.

22. అధికార రహస్యాలు చట్టం,1923 అమలులో ఉన్న మరేదైనా చట్టంఇలేక మరేదైనా చట్టం వల్ల అమలులో ఉన్న పత్రంలో ఈ చట్టంతో పొసగాని అంశాలు ఎలాంటివి ఉన్నప్పటికి ఈ చట్టంలోని నిబంధనలు అమలులో ఉంటాయి.

23. ఈ చట్టం క్రింద ఎలాంటి ఆదేశం జారీ అయినా దాని పై దావాను గానీ, ధరఖాస్తును గానీ,ఇతర విచారణలను గానీ ఏ న్యాయస్థానం చేపట్టరాదు. ఈ చట్టం క్రింద అప్పీలు చేయడం మినహాయించి ఆ ఆదేశాలను ప్రశ్నించడంకుదరదు.

24 (1) రెండవ షెడ్యూలులో పేర్కొన్న ఇంటిలిజెన్స్,భద్రతా సంస్థలకు, ఆ సంస్థలు ప్రభుత్వానికి సమర్పించే ఎలాంటి సమాచారనికి ఈ చట్టం వర్తించదు. అవినీతి ఆరోపణలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారం అయిన పక్షంలో ఈ సబ్ సెక్షన్ నుండి మినహాయింపు ఉంటుంది.మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన సమాచారం కోరినపుడు కేంద్ర సమాచార కమీషన్ ఆమోదం తర్వాత మాత్రమే అలాంటి సమాచారం అందించాల్సి ఉంటుంది.కేంద్ర సమాచార కమీషన్ ఆమోదం తర్వాత అభ్యర్ధన అందిన దగ్గర నుంచి 45 రోజులలోగా,సెక్షన్ 7లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా, సమాచారం అందించాల్సి ఉంటుంది.

(2) కేంద్ర ప్రభుత్వం తాను నెలకొల్పిన మరో ఇంటిలిజెన్స్ లేక భద్రత సంస్థను,అధికార గెజిట్‌లో ప్రచురించడం ద్వారా,రెండవ షెడ్యూలులో చేర్చవచ్చు. అలాగే ఇప్పటికి అందలో ఉన్న ఏదైనా సంస్థను తొలగించవచ్చు. అలాంటి నోటీఫికేషన్ ప్రచురించగానే ఒక సంస్థ షెడ్యూలులో చేరినట్టుగానో లేక తొలగిపోయినట్లు గానో లెక్క.

(3) సబ్ సెక్షన్ (2 ) క్రింద జారీ చేసిన ప్రతి నోటిఫికేషన్‌నూ పార్లమెంటు ఉభయ సభల ముందు ఉంచాలి.

(4) రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన ఇంటిలిజెన్స్, భద్రతా సంస్థలకు ఈ చట్టం వర్తించదు. ఆ ఇంటిలిజెన్స్ఇ భద్రతా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం అధికార గెజిట్‌లో నోటిఫికేషన్

ద్వారా పేర్కొనవచ్చు.అవనీతి ఆరోపణలకు సంబంధించిన సమాచారం అయినప్పుడు ఈ సబ్ సెక్షన్ నుంచి మినహాయింపు ఉంటుంది.మానవహక్కుల ఉల్లంఘనకు సంబంధించిన సమాచారం అయితే, రాష్ట్ర సమాచార కమీషన్ ఆమోదం పొందిన తర్వాత,సెక్షన్ 7లోని నిబంధనలతో నిమిత్తం లేకుండా,అభ్యర్ధన అందిన నాటి నుండి 45 రోజులలోగా ఆ సమాచారం అందించాల్సి ఉంటుంది.

(5) సబ్ సెక్షన్ (4) క్రింద జారీ చేసిన ప్రతి నోటిఫికేషన్‌నూ రాష్ట్ర శాసన సభ ముందు ఉంచాలి.

25 (1) కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ ఆచరణలో ఎంత త్వరగా సాధ్యం అయితే అంత త్వరగా ప్రతి ఏడాది ఆఖరులో,ఈ చట్టంలోని నిబంధనల అమలుపై ఒక నివేదిక రూపొందించి దాని కాపీని సముచిత ప్రభుత్వానికి పంపాలి.

(2) ఈ సెక్షన్ క్రింద నివేదిక రూపొందించిండం కోసం ప్రతి మంత్రిత్వ శాఖ లేక డిపార్ట్‌మెంటు తమ పరిధిలోని అధికార యంత్రాంగాలకు సంబంధించిన సమాచార కమీషన్‌కు సమర్పించాలి. ఆ తరహా సమాచారం సమర్పించడం, రికార్డులను నిర్వహించడం కోసం అవసరమైన అన్ని అంశాలు పాటించాలి.

(3) ప్రతి నివేదికలో ఆ సంవత్సరానికి సంబంధించి ఈ క్రింది అంశాలు ఉండాలి.

(ఎ) ప్రతి అధికార యంత్రాంగానికి వచ్చిన అభ్యర్ధనల సంఖ్య

(బి) ధరఖాస్తుదారులకు సమాచారం అందివ్వకూడదన్న నిర్ణయాల సంఖ్య, ఈ చట్టంలో ఆ నిర్ణయాలకు ప్రాతిపదికగా ఉన్న నిబంధనల వివరాలు,ఎన్ని సార్లు ఆ నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది.

(సి) కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్‌కు అందిన అప్పీళ్ళ సంఖ్య, ఆ అప్పీళ్ళ ఫిలితాలు.

(డి) ఈ చట్టం ఆములుకు సంబంధించి ఏ అధికారిపైన అయినా క్రమ శిక్షణా చర్యలు తీసుకుని ఉంటే ఆ వివరాలు.

(ఇ) ఈ చట్టం క్రింద ప్రతి అధికార యంత్రాంగం వసూలు చేసిన రుసుముల వివరాలు.

(ఎఫ్) ఈ చట్టం స్ఫూర్తినీ,ఉద్ధేశ్యాలను అమలులో పెట్టేందుకు అధికార యంత్రాంగాల తరుపున ఏదైనా కృషి జరిగి ఉంటే అందుకు సంబంధించిన వాస్తవ సమాచారం.

(జి) ఏదైనా ఒక ప్రత్యేకమైన అధికా యంత్రాంగానికి సంబంధించిన సిఫార్సులతో సహా సంస్కరణలకు సంబంధించిన సిఫారసులు,ఈ చట్టం లేక సమాచార హక్కును అమలులోకి తీసుకురావడానికి ఉపకరించే మరే చట్టం అయినా,వాటి అభివృద్ధి, వికాసం, ఆధునీకరణ,సంస్కరణ,సవరణలకు సంబంధించిన సిఫారుసులు.

(4) కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ రూపొందించిన నివేదికను

కేంద్ర ప్రభుత్వం లేక రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఆఖరులో ఆచరణలో ఎంత త్వరగా సాధ్యం అయితే అంత త్వరగా,పార్లమెంటు ఉభయసభల ముందు లేక రాష్ట్రాలలో రెండు సభలు ఉంటే రెండు సభల ముందు,లేక విధాన సభ ఒకటే ఆ సభ ముందు ఉంచాలి.

(5) ఒక అధికార యంత్రాంగం ఈ చట్టం క్రింద తన విధులు నిర్వహించడం ఈ చట్టం నిబంధనలకూ,స్పూర్తికీ అనుగుణంగా లేదని కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ భావించిన పక్షంలో ఆ విధానాలు అందుకు అనుగుణంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆ అధికార యంత్రాంగానికి సిఫారసు చేయవచ్చు.

26 (1) ఆర్థిక వనరులు, ఇతర వనరులు అందుబాటులో ఉన్నంతమేరకే సముచిత ప్రభుత్వం క్రింది చర్యలు చేపట్టాలి. –

(ఎ) ఈ చట్టంలో నిర్దేశించిన హక్కులను వినియోగించుకునే విషయంలో ప్రజలు,ముఖ్యంగా అణగారిన వర్గాల ప్రజల అవగాహనను పెంపొందించడం కోసం కార్యక్రమాలను రూపొందించి నిర్వహించడం.

(బి) క్లాజు (ఎ) లో పేర్కొన్న కార్యక్రమంలో పాలుపంచుకోవడం, అలాంటి కార్యక్రమాలు తామే చేపట్టడం కోసం అధికార యంత్రాంగాలను ప్రోత్సహించడం.

(సి) తమ కార్యకలాపాల గురించి అధికార యంత్రాంగాలు సరైన సమయంలో, సమర్ధవంతంగా, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందించేట్లు చూడడం.

(డి) కేంద్ర పౌర సమాచార అధికారులకు లేక రాష్ట్ర పౌర సమాచార అధికారులకు శిక్షణ ఇవ్వడం, అధికార యంత్రాంగాలు ఉపయోగించుకోవడం కోసం శిక్షణా సామగ్రిని రూపొందించడం.

(2) ఈ చట్టం క్రింద సంక్రమించిన హక్కులను వినియోగించు కోదలచిన ఏ వ్యక్తికి అయినా అవసరమయ్యే సమాచారంతో, తేలికగా అర్థం అయ్యే రీతిలో ఒక గైడ్‌ను సముచిత ప్రభుత్వం, ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత 18 నెలలోగా అధికార భాషలో ముద్రించాలి.

(3) సముచిత ప్రభుత్వం, అవసరమైన పక్షంలో,సబ్ సెక్షన్ (2)లో సూచించిన మార్గదర్శక సూత్రాలను ఎప్పటికప్పుడు సవరించి ప్రచురిమచవచ్చు. సబ్ సెక్షన్ (2) సాధారణ లక్షణాలకు భంగం వాటిల్లని రీతిలో ఈ క్రింది విషయాలపై మార్గదర్శక సూత్రాలను ప్రచురించవచ్చు.

(ఎ) ఈ చట్టం లక్ష్యాలు

(బి) సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ (1) క్రింద ప్రతి అధికార యంత్రాంగంలో నియమితులైన కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి చిరునామా, ఫోన్ నెంరు, ఫ్యాక్స్ నెంబరు, దొరికిన పక్షంలో ఇ–మెయిల్ అడ్రస్

(సి) కేంద్ర పౌర సమాచార అధికారి యంత్రాంగంలోని కేంద్ర పౌర సమాచారాం కోసం అభ్యర్ధన అందించే విధానం, రూపం.

(డి) ఈ చట్టం ప్రకారం ఒక అధికార యంత్రాంగంలోని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి నుంచి దరఖాస్తు దారుకు అందే సహాయం, ఆ అధికారుల విధులు.

(ఇ) కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ నుండి అందగల సహాయం.

(ఎఫ్) ఈ చట్టం ద్వారా సంక్రమించిన హక్కులు, ఈ చట్టం నిర్దేశిస్తున్న విదులకు సంబంధించి ఏదన్నా జరిగినా, ఏదన్నా జరగకపోయినా, సమాచార కమీషన్‌కు అప్పీలు చేసుకోవడంతో సహా చట్టంలో ఉన్న అన్ని పరిష్కార మార్గాలు.

(జి) సెక్షన్ 4 ప్రకారం వివిధ విభాగాల రికార్డులను స్వచ్ఛందంగా వెల్లడి చేయడానికి సంబంధించిన నిబంధనలు.

(హెచ్) సమాచారం అందుబాటు కోసం చెల్లించాల్సిన రుసుము నోటీసులు.

(ఐ) ఈ చట్టం ప్రకారం సమాచారం అందుబాటుకోసం ఏవైనా రూల్స్ రూపొందించినా, సర్క్యులర్‌లు జారీ చేసినా వాటి వివరాలు.

(4) సముచిత ప్రభుత్వం, అవసరం అయిన పక్షంలో, తప్పనిసరిగా మార్గదర్శక సూత్రాలను ఎప్పటికప్పుడు సవరించి ప్రచురించాలి

27. (1) ఈ చట్టంలోని నిబంధనలను అమలుచేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అధికార గెజిట్‌లో ప్రచురించడం ద్వారా రూల్స్ రూపొందించవచ్చు.

(2) పైన చెప్పిన అధికారం సాధారణతకు భంగం కలగని రీతిలో ఈ క్రింది విషయాలన్నిటికీ లేక వాటిలో కొన్నిటికి సంబంధించి రూల్స్ రూపొందించవచ్చు.

(ఎ) సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ (4) క్రింద వ్యాప్తి చేయాల్సిన విషయాల మాధ్యమానికి లేక ముద్రణకూ అయ్యే ఖర్చు ధర.

(బి) సెక్షన్ 6 లోని సబ్ సెక్షన్ (1) క్రింద చెల్లించాల్సిన రుసుము.

(సి) సెక్షన్ 7 లోని సబ్ సెక్షన్ (1) (5) క్రింద చెల్లించాల్సిన రుసుము.

(డి) సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (7) ప్రకారం, సెక్షన్ 16లోని సబ్ సెక్షన్ (6) ప్రకారం అధికారులకూ, ఇతర ఉద్యోగులకు చెల్లించాల్సిన వేతనాలు, అలవెన్సులు, వారి సర్వీసు నియమ నిబంధనలు.

(ఇ) సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (10) ప్రకారం అప్పీళ్ళపై విచారణకు కేంద్ర సమాచార కమీషన్ లేక రాష్ట్ర సమాచార కమీషన్ అవలంభించవలసిన పద్ధతి.

(ఎఫ్) నిర్ణీత పద్ధతిలో నిర్ణయించవలసిన మరే విషయమయినా.

28. (1) ఈ చట్టంలోని నిబంధనలను అమలు చేయడం కోసం అధికార గెజిట్‌లో ప్రచురించడం ద్వారా సమర్ధ అధికారిక రూల్స్ రూపొందించవచ్చు.

(2) పైన చెప్పిన అధికారం, సాధారణతకు భంగం కలగని రీతిలో ఈ క్రింది విషయాలన్నిటికీ,

లేక వాటిలో కొన్నిటికి సంబంధించి రూల్స్ రూపొందించవచ్చు.

(ఎ) సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ (4) క్రింద వ్యాప్తి చేయాల్సిన విషయాల మాధ్యమానికి లేక ముద్రణకూ అయ్యే ఖర్చు ధర.

(బి) సెక్షన్ 6 లోని సబ్ సెక్షన్ (1) క్రింద చెల్లించాల్సిన రుసుము.

(సి) సెక్షన్ 7 లోని సబ్ సెక్షన్ (1) క్రింద చెల్లించాల్సిన రుసుము.

(డి) నిర్ణీత పద్ధతిలో నిర్ణయించవలసిన మరే విషయములోనయినా.

29. (1) ఈ చట్టం క్రింద చేసిన ప్రతి రూల్ నూ ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల ముందు, 30 రోజుల పాటు ఒకే సమావేశంలో గానీ, లేక రెండు అంతకు మించిన సమావేశాలలోగానీ ఉంచాలి. ఒక సమావేశం తర్వాత రెండవ సమావేశం ముగిసే ముందు, లేక ముందు చెప్పిన వరుస సమావేశాలు ముగిసే ముందు ఉభయ సభలు ఒక రూల్‌ను సవరించాలిగానీ, లేక అసలు ఈ రూల్ ఉండకూడదని గానీ నిర్ణయించిన పక్షంలో ఆ రూల్ ఆ నిర్ణయం ప్రకారం సవరించిన రూపంలో అమలవుతుంది, లేక రద్దయిపోతుంది, అయితే ఆ విధమైన సవరణ గానీ రద్దు గానీ ఆ రూల్ క్రింద అంతకు మ ఉందు చేసిన పనుల పై ప్రభావం చూపించరాదు.

(2) ఈ చట్టం క్రింద చేసిన ప్రతి రూల్‌ను, నోటిఫై చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విధాన సభ ముందు ఉంచాలి.

30. (1) ఈ చట్టంలోని నిబంధనల అమలుకు ఎలాంటి అవరోధం ఎదురయినా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టంలోని నిబంధనలకు విరుద్ధం కాని రీతిలో ఆ అవరోధాలను తొలగించేందుకు అవసరమనిపించిన రీతిలో అధికార గెజిట్‌లో ఉత్తర్వులను ప్రచురించడం ద్వారా తగిన నిబంధనలను రూపొందించవచ్చు. ఈ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుంచి రెండేళ్ళ తర్వాత ఈ రకమైన ఉత్తర్వులను ప్రచురించేందుకు వీలులేదు.

(2) ఈ సెక్షన్ క్రింద ప్రచురించిన ప్రతి ఉత్తర్వును పార్లమెంటు ఉభయ సభల ముందు ఉంచాలి.

31. సమాచార స్వేచ్ఛ చట్టం, 2002 దీనితో రద్దయిపోయింది.

# మొదటి షెడ్యూలు

(సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (3) చూడండి)

ప్రధాన సమాచార కమీషనర్, సమాచార కమీషనర్, రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్, రాష్ట్ర సమాచార కమీషనర్, స్వీకరించాల్సిన పదవీ ప్రమాణం.

" ప్రధాన సమాచార కమీషనర్ / సమాచార కమీషనర్ / రాష్ట్ర సమాచార కమీషనర్గా నియమితులైన ............................ అనే నేను దేవుని ఎదుట ప్రమాణం చేసి, చట్ట ప్రకారం ఏర్పాటయిన భారత రాజ్యాంగానికి నిజమైన విశ్వాసం, భక్తి శ్రద్ధలతో కట్టుబడి ఉంటానని, భారత సార్వభౌమాధికారం, సమగ్రతలను పరిరక్షిస్తాననీ, నాకు సాధ్యమైనంత వరకు విచక్షనంతో, విశ్వాసంగా భయ పక్షపాత, దురభిప్రాయ రహితంగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నాను.

## రెండవ షెడ్యూలు

### (సెక్షన్ 21 చూడండి)

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంటలిజెన్స్, భద్రతా సంస్థలు

1 ఇంటలిజెన్స్ బ్యూరో
2 క్యాబినెట్ సెక్రటేరియట్‌లోని రీసెర్చి & అనాలిసిస్ వింగ్ (రా)
3 రెవిన్యూ ఇంటలిజెన్స్ డైరెక్టరేట్
4 సెంట్రల్ ఎకనామిక్ ఇంటలిజెన్స్ బ్యూరో
5 ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
6 నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో
7 ఏవియేషన్ రీసెర్చి సెంటర్
8 స్పెషల్ ఫ్రాంటియర్ ఫోర్స్
9 సరిహద్దు భద్రతాదళం
10 కేంద్ర రిజర్వు పోలీసు బలగం
11 ఇండో టిబెటియన్ బోర్డర్ ఫోర్స్
12 కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం
13 నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్
14 అస్సాం రైఫిల్స్
15 స్పెషల్ సర్వీస్ బ్యూరో
16 స్పెషల్ బ్రాంచ్ (సి.ఐ.డి) అండమాన్, నికోబార్
17 క్రైం బ్రాంచ్ సిఐడి – సిబి, దాద్రానగర్ హవేలి
18 స్పెషల్ బ్రాంచ్, లక్షద్వీప్ పోలీసు.

**టి.కె.విశ్వనాథన్**
**భారత ప్రభుత్వ కార్యదర్శి**

## 2005, సమాచార హక్కు చట్టం (2005లో 22వ కేంద్ర చట్టం)

## చట్టం, 27వ విభాగం క్రింది నియమావళి

జి.ఓ.యం.ఎస్.నెం.454, ప్రధాన పరిపాలన (సమాచార, పౌర సంబంధాలు.II) శాఖ,

తేది 13.10.2005

2005, సమాచార హక్కు చట్టం (2005లో 22వ కేంద్ర చట్టం) లోని 27వ విభాగపు (2) వ ఉప విభాగంలోని (బి), (సి) ఖండాల ద్వారా లభ్యమైన అధికారులను పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది నియమావళిని ఇందుమూలముగా చేస్తున్నది. అదేదంటే :

## నియమావళి

**1. సంగ్రహనామం ప్రారంభం :-**

(ఎ) ఈ నియమావళిని 2005, ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు (రుసుము, ధర క్రమబద్ధీకరణ) నియమావళి అని పిలువనగును)

(బి) ఇవి అధికారిక గెజిటులో ప్రచురించిన తేదీ నుండి అమల్లోకి రావాలి.

2. **నిర్వచనాలు :-**

ఈ నియమావళిలో, సందర్భం ఇతర విధంగా అవసరమైతే తప్ప

(ఎ) 'రాష్ట్రం' అంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని అర్ధం.

(బి) 'చట్టం' అంటే, 2005 సమాచార హక్కు చట్టం అని అర్ధం.

(సి) 'విభాగం' అంటే, చట్టం లోని విభాగం అని అర్ధం

(డి) 'కమీషను' అంటే, చట్టంలోని 15 (1) విభాగం క్రింద ఏర్పాటయిన రాష్ట్ర సమాచార కమీషన్ అని అర్ధం

(ఇ) ఇందులో ఉపయోగించి ఉండి కాని, నిర్వచించని, నిర్వచించిన అన్ని ఇతర మాటలు, పదజాలాలు చట్టంలో వాటికి ప్రత్యేకించిన అర్ధాలనే కలిగి ఉండాలి.

3. **సమాచారం పొందడానికి విన్నపానికి తోడు దరఖాస్తు రుసుము :-**

6వ విభాగంలోని (1)వ ఉప విభాగం క్రింద సమాచారాన్ని పొందడానికి విన్నపంతో పాటు ఈ క్రింది రేట్ల చొప్పున సరైన రశీదు పొంది, దరఖాస్తు రుసుమును ప్రభుత్వ అధికార వర్గానికి చెందిన అకౌంట్ల అధికారికి లేదా ఎవరైన ఇతర అధీకృత అధికారికి చెల్లించదగిన నగదు ద్వారాగాని లేదా డిమాండు డ్రాఫ్టు లేదా బ్యాంకర్స్ చెక్ ద్వారా గాని ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ద్వారా గాని, కోర్టు ఫీజు స్టాంపు ద్వారా గాని దరఖాస్తుతో పాటు జతపరచాలి.

(ఎ) గ్రామస్ధాయిలో ప్రభుత్వ అధికార వర్గాల విషయంలో - రుసుము లేదు.

(బి) మండల స్ధాయిలో ప్రభుత్వ అధికార వర్గాల విషయంలో -

దరఖాస్తు ఒక్కింటికి రూ॥5/-

(సి) పైన వర్తించినవికాక ఇతర ప్రభుత్వ అధికార వర్గాల విషయంలో -

దరఖాస్తు ఒక్కింటికి రూ॥10/-

4. **సమాచారాన్ని సమకూర్చడానికి విధించే రుసుము :-**

7వ విభాగంలోని (1) వ ఉప విభాగం లేదా (5) వ ఉప విభాగం క్రింద సమాచారాన్ని సమకూర్చడానికి, ఈ క్రింది రేట్ల చొప్పున, సరైన రశీదును పొందడానికి లోబడి, ప్రభుత్వ అధికార వర్గానికి చెందిన అకౌంట్స్ అధికారి లేదా ఎవరేని ఇతర అధీకృత అధికారికి నగదు లేదా డిమాండు డ్రాఫ్టు లేదా బ్యాంకర్స్ చెక్కు లేదా ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ద్వారా గాని, కోర్టు ఫీజు స్టాంపు ద్వారా గాని రూపంలో చెల్లించదగిన రుసుమును విధించాలి.

(ఎ) **నిర్ణీత ధరలుగల సామగ్రి** :-

నిర్ణీత ధరలుగల ముద్రిత సామగ్రి టెక్స్, మ్యాపులు, ప్లాన్లు, ఫ్లాపీలు, సి.డి.లు శాంపుల్స్, ఏదేని ఇతర రూపంలో గాని మోడల్స్ లేదా సామగ్రిలను విక్రయధర చొప్పున.

(బి) **నిర్ణీత ధరలు గలవి కాకుండా ఇతర సామగ్రి** :-

1. ముద్రించిన లేదా టెక్స్ రూపంలోగల సామగ్రి (ఎ4 లేదా ఎ3 సైజు పేపరులో) ప్రతి కాపీకి ఒక్కొక్క పుటకు రూ. 2/-
2. ఎ4 లేదా ఎ3 సైజుకు మించిన సైజులోని ముద్రించిన లేదా టెక్స్ రూపంలోగల సామగ్రి దాని వాస్తవ ధర.
3. మ్యాపులు, ప్లానులు - దాని వాస్తవ ధర
4. ఎలక్ట్రానిక్ నమూనాలో సమాచారం అంటే : ఫ్లాపీఇ సి.డి. లేదా డి.వి.డి.

   (ఎ) 1.44 ఎం.బి. ఫ్లాపీకి యాభై రూపాయలు.

   (బి) 700 ఎం.బి. సి.డి.కి వంద రూపాయలు.

   (సి) సి.డి. (డి.వి.డి) కి రెండు వందల రూపాయలు.
5. శాంపుల్స్, మోడల్స్ - దాని వాస్తవ ధర.
6. రికార్డుల తనిఖీ - మొదటి గంటకు రుసుము లేదు. అటు తరువాత ప్రతి పదిహేను నిమిషాలకు (లేదా దానిలోని భాగానికి) అయిదు రూపాయల రుసుం.
7. పోస్టు ద్వారా పంపే సామగ్రి - ఈ నియమావళి ప్రకారం చెల్లించదగు చార్జీలకు అదనంగా వాస్తవ తపాలా చార్జీలు.

ఎ.కె.గోయల్

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

(జి.పి.ఎం.,ఎ.ఆర్.కో ఆర్డినేషన్)

(ఎఫ్.ఎ.సి)

## ప్రధాన పరిపాలన శాఖ

## (సమాచార, పౌర సంబంధాలు - II)

2005, ఆంధ్రప్రదేశ్ సమాచార (రుసము, ధరల క్రమబద్ధీకరణ)నియమావళికి సవరణ

జి.ఓ.యం.ఎస్.నెం 530, ప్రధాన పరిపాలన (ఐ & పి.ఆర్.II) 29 నవంబరు, 2005

2005, సమాచార హక్కు చట్టం (2005 లో 22వ కేంద్ర చట్టం) లోని 27 వ విభాగం, (2) వ ఉప-విభాగం, (బి), (సి) ఖండాల ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, 2005, అక్టోబరు 13వ తేదీ, ప్రధాన పరిపాలన (ఐ & పి.ఆర్ II) శాఖ, యం.ఎస్.నెం 454, జి.ఓ.లో జారీ అయి 13.10.2005 తేదీ, ఆంధ్రప్రదేశ్ గెజిటు అసాధారణ సంచిక 1వ భాగంలోని నియమావళి అనుబంధంలో ప్రచుతించిన 2005, ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం (రుసుము, ధరల క్రమబద్ధీకరణ) నియమావళికి ఈ క్రింది సవరణను ఇందుమూలముగా చేస్తున్నారు.

**సవరణ**

సదరు నియమావళిలోని 4వ నియమం తరువాత, ఈ క్రింది దానిని చేర్చాలి. అదేదంటే

5. **<u>ఖాతా పద్దు :-</u>**

ప్రభుత్వ అధికార వర్గానికి చెందిన ఆకౌంట్ల అధికారి లేదా ఎవరేని ఇతర అధీకృత అధికారి సమాచారాన్ని సమకూర్చడానికి వసూలు చేయాలని ఉత్తర్వు చేసిన దరఖాస్తు రుసుము, ధరను ఈ క్రింది ఖాతా పద్దుకు జమచేయాలి.

"0070-ఇతర పరిపాలక సర్వీసులు-060-ఇతర సర్వీసులు, ఎం.హెచ్.800 - ఇతర రాబడులు, ఎస్.హెచ్ (25) 2005, సమాచార హక్కు, చట్టం క్రింద రాబడులు, 001, 2005 సమాచార హక్కు చట్టం క్రింద రాబడులు."

కె.వి.రమణాచారి,
పదవీరీత్యా ప్రభుత్వ కార్యదర్శి,
(ఐ & పి.ఆర్)

# ప్రధాన పరిపాలన శాఖ

## (ఐ & పి.ఆర్ – ॥)

2005, ఆంధ్రప్రదేశ్ సమాచార (రుసము, ధరల క్రమబద్ధీకరణ) నియమావళికి సవరణ

జి.ఓ.యం.ఎస్.నెం 530, ప్రధాన పరిపాలన (ఐ & పి.ఆర్.॥) 12 డిసెంబరు, 2005

2005, సమాచార హక్కు చట్టం (2005 లో 22వ కేంద్ర చట్టం) లోని 27 వ విభాగం, (2) వ ఉప-విభాగం, (బి), (సి) ఖండాల ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, 2005, అక్టోబరు 13వ తేదీ, ప్రధాన పరిపాలన (ఐ & పి.ఆర్ ॥) శాఖ, యం.ఎస్.నెం 454, జి.ఓ.లో జారీ అయి 13.10.2005 తేదీ, ఆంధ్రప్రదేశ్ గెజిటు అసాధారణ సంచిక 1వ భాగంలోని నియమావళి అనుబంధంలో ప్రచురించిన 2005, ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం (రుసుము, ధరల క్రమబద్ధీకరణ) నియమావళికి ఇందుమూలంగా ఈ క్రింది సవరణను చేస్తున్నది.

### సవరణ

సదరు నియమావళిలోని 4వ నియమంలో "(బి) నిర్ణీత ధరలు గల సామగ్రి కాకుండా ఇతర సామగ్రి" అనే శీర్షిక క్రింద ( ) వ ఖండానికి బదులుగా ఈ క్రింది దానిని ఉంచాలి. అదేదంటే –

" ( ) రికార్డులను తనిఖీ చేయడానికి, మొదటి గంటకు ఎలాంటి రుసుము లేదు, తదుపరి ప్రతి గంటకు (లేదా దానిలోని భాగానికి) అయిదు రూపాయల రుసుము."

కె.వి.రమణాచారి,
పదవీరీత్యా ప్రభుత్వ కార్యదర్శి,
(ఐ & పి.ఆర్)

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2005 సమాచార హక్కు చట్టం (2005లో 22వ కేంద్ర చట్టం) – ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషన్ అప్పీళ్ళను పరిష్కరించే కార్యవిధానం – ఉత్తర్వులు – జారీ చేయడమైనది.

..........................................................................................................................................

ప్రధాన పరిపాలన (సమాచార, పౌర సంబంధాలు – ॥) శాఖ

జి.ఓ.యం.ఎస్.నెం.66, తేదీ 25.02.2006

ఈ క్రింది వాటిని చదవండి.

1 జి.ఓ.యం.ఎస్.నెం 504, ప్రధాన పరిపాలన (సమాచార పౌర సంబంధాలు – ॥) శాఖ, తేది, 12.11.2005.

2 జి.ఓ.యం.ఎస్.నెం 505, ప్రధాన పరిపాలన (సమాచార పౌర సంబంధాలు – ॥) శాఖ, తేది, 12.11.2005.

**ఉ త్త ర్వు**

ఈ క్రింది ప్రకటనను తేది, 25.02.2006 తేదీ గల ఆంధ్రప్రదేశ్ గెజిట్ అసాధారణ సంచికలో ప్రచురించాలి.

**ప్రకటన**

2005, సమాచార హక్కు చట్టం (2005లో 22వ కేంద్ర చట్టం) లోని 27వ విభాగం, (2)వ ఉప విభాగంలోని (సి) (ఎఫ్) ఖండాల ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని, రాష్ట్ర ప్రభుత్వం, ఈ క్రింది నియమావళిని ఇందుమూలంగా చేస్తున్నది. అదేదంటే :

1. **సంగ్రహనామం ప్రారంభం :–**

   1. ఈ నియమావళిని 2006, రాష్ట్ర సమాచార కమీషన్ (అప్పీలు కార్య విధానం) నియమావళి అని పిలువనగును.
   2. ఇది అధికారిక గెజిట్‌లో ప్రచురించిన తేదీ నుండి అమలులోకి రావాలి.

2. **నిర్వచనాలు :–** ఈ నియమావళిలో, సందర్భం ఇతర విధంగా అవసరమైతే తప్ప :–

   (ఎ) " చట్టం " అంటే 2005, సమాచార హక్కు చట్టం అని అర్ధం.

   (బి) 'విభాగం' అంటే, చట్టం లోని విభాగం అని అర్ధం

   (సి) 'కమీషను' అంటే, రాష్ట్ర సమాచార కమీషన్ అని అర్ధం

   (ఇ) ఇందులో ఉపయోగించి ఉండి, నిర్వచించని కాని, చట్టంలో నిర్వచించిన అన్ని ఇతర మాటలు, పదజాలాలు చట్టంలో వాటికి ప్రత్యేకించిన అర్ధాలనే కలిగి ఉండాలి.

3. **అప్పీలు అంశాలు :–** కమీషన్‌కు చేసుకొనే అప్పీలులో క్రింది సమాచారం కలిగి ఉండాలి.

అదేదంటే :-

(ఎ) అప్పీలు దాఖలు చేసే వ్యక్తి పేరు, చిరునామా

(బి) ఎవరి నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీలును దాఖలు చేయడం జరిగిందో, అందుకు సంబంధించి నెంబరుతో సహా ఉత్తర్వు వివరాలు, ఏవైనా ఉన్నట్లయితే,

(సి) అప్పీలును దాఖలు చేయబడినట్టి అంశానికి సంబంధించి నెంబరుతో సహా ఉత్తర్వు వివరాలు. ఏవైనా ఉన్నట్లయితే

(డి) అప్పీలు చేయడానికి దారి తీసిన సంగ్రహంగా వాస్తవాలు.

(ఇ) దరఖాస్తు నిరాకరణకు వ్యతిరేకంగా అప్పీలును దాఖలు చేసినట్లయితే, దరఖాస్తును ఇచ్చినట్టి రాష్ట్ర ప్రభుత్వ సమాచార అధికారి పేరు, చిరునామా, సంఖ్య, తేదీతో సహా దరఖాస్తు వివరాలు.

(ఎఫ్) కోరిన అభ్యర్ధన లేదా సహాయం

(జి) అభ్యర్ధన లేదా సహాయం కోసం గల కారణాలు

(హెచ్) అప్పీలు దాఖలు చేసిన వ్యక్తి పరిశిలన

(ఐ) కమీషన్, అప్పీలును పరిష్కరించడానికి అవసరమని భావించదగు ఏదేని ఇతర సమాచారం.

4. **అప్పీలుతో పాటు జతచేయవలసిన దస్తావేజులు :-**

కమీషన్‌కు దాఖలు చేసుకొనే ప్రతి అప్పీలుకు క్రింది దస్తావేజులను జతచేయాలి. అవేవంటే,

(ఎ) దేనికి సంబంధించి అప్పీలును దాఖలు చేయడం జరుగుతున్నదో, దానికి సంబంధించి స్వయంగా ధృవీకరించిన ఉత్తర్వులు లేదా దస్తావేజుల నకళ్లు.

(బి) అప్పీలు దాఖలు చేసే వ్యక్తి ఆధారపడిన, మరియు అప్పీలుకు సంబంధించిన దస్తావేజుల నకళ్ళు

(సి) అప్పీలులో పేర్కొన్న దస్తావేజుల సూచిక.

5. **అప్పీలును పరిష్కరించే కార్య విధానం :-**

అప్పీలును పరిష్కరించేటపుడు, కమీషను, ఈ క్రింది కార్యవిధానాన్ని పాటించనగును:-

(ఎ) సంబంధిత లేదా ఆసక్తిగల వ్యక్తినుండి ప్రమాణం లేదా అఫిడవిట్టును తీసుకొని, మౌఖిక లేదా వ్రాత పూర్వక సాక్ష్యాలను విచారించడం.

(బి) దస్తావేజులు, ప్రభుత్వ రికార్డులు లేదా అందుకు సంబంధించిన నకళ్ళను పరిశీలించడం లేదా తనిఖీ చేయడం.

(సి) తదుపరి వివరాలు లేదా అధీకృత అధికారి ద్వారా విచారించడం.

(డి) ఆయా సందర్భాన్ని బట్టి, రాష్ట్రప్రభుత్వ సమాచార అధికారి, రాష్ట్ర సహాయ ప్రభుత్వ అధికారి లేదా మొదటి అప్పీలును నిర్ణయించే అట్టి సీనియర్ అధికారి లేదా ఏవ్యక్తిపై ఫిర్యాదును దాఖలు చేయడం జరిగిందో అట్టి వ్యక్తిని విచారించడం.

(ఇ) థర్డ్ పార్టీని విచారించడం

(ఎఫ్)రాష్ట్ర ప్రభుత్వ సమాచార అధికారి, రాష్ట్ర సహాయ ప్రభుత్వ సమాచార అధికారి లేదా మొదటి అప్పీలును నిర్ణయించిన అట్టి సీనియరు అధికారి లేదా ఏ వ్యక్తిపై ఫిర్యాదును దాఖలు చేయడం జరిగిందో, అట్టి వ్యక్తి లేదా థర్డ్‌పార్టీ నుండి అఫిడవిట్‌ల ద్వారా సాక్ష్యాన్ని స్వీకరించడం.

6. **కమీషన్ నోటీసును ఇవ్వడం :-**

కమీషన్ జారీ చేయబోవు నోటీసును ఈ క్రింది పద్ధతులలో ఏదో ఒక పద్ధతి ద్వారా అందజేయ వచ్చును. అవేవంటే :

(ఎ) స్వయంగా పార్టీకి అందజేయడం

(బి) ప్రాసెస్ సర్వర్ ద్వారా (దస్తి), హ్యాండ్ డెలివరీ ద్వారా

(సి) తిరుగు రశీదుతో రిజిష్టరు పోస్టు ద్వారా

(డి) కార్యాలయ అధిపతి లేదా శాఖాధిపతి ద్వారా

7. **అప్పీలు దారు లేధా ఫిర్యాదుదారు వ్యక్తిగతంగా హాజరు కావడం :-**

(ఎ) ఆయా సందర్భాన్ని బట్టి, అప్పీలుదారు లేదా ఫిర్యాదుదారునికి ప్రతి కేసు విషయంలో విచారించే తేదీని, ఆ తేదీకి కనీసం ఏడు స్పష్టమయిన రోజుల ముందుగా తెలియజేయ బడాలి.

(బి) ఆయా సందర్భాన్ని బట్టి, అప్పీలుదారు లేదా ఫిర్యాదును విచారించే సమయంలో, తన విచక్షణతో స్వయంగా లేదా తన ఆధీకృత ప్రతినిధి ద్వారా హాజరు కావచ్చును లేదా హాజరు కారాదని కూడా నిర్ణయించు కోవచ్చును.

(సి) ఆయా కేసును బట్టి, అప్పీలుదారు లేదా ఫిర్యాదుదారు కమీషన్ విచారణకు హాజరు కాక పోవడానికి పరిస్థితులు నెలకొని ఉన్నాయని సంతృప్తి చెందినపుడు, కమీషన్, ఆయా కేసును బట్టి, తుది నిర్ణయాన్ని తీసుకొనడానికి ముందుగా అప్పీలుదారుకు లేదా ఫిర్యాదు దారుకు విచారణ చేయడానికి మ రో అవకాశాన్ని కల్పించవచ్చును.

(డి) ఆయా కేసును బట్టి, అప్పీలుదారు లేదా ఫిర్యాదుదారు తన అభిప్రాయాలను సమర్పించే అప్పీలు ప్రక్రియలో ఎవరేని వ్యక్తి సహాయాన్ని కోరవచ్చును. లీగల్ ప్రాక్టీషనర్‌గా ఉన్న వ్యక్తే అతనికి ప్రాతినిధ్యం వహించనవసరం లేదు.

8. **కమీషన్ ఉత్తర్వు :-**

కమీషన్ ఉత్తర్వును, బహిరంగ ప్రొసీడింగులను ప్రకటించాలి. ఈ కార్యం నిమిత్తం రిజిస్ట్రారుచే లేదా కమీషన్ అధికారం ఇచ్చిన ఎవరేని ఇతర అధికారిచే వ్రాతపూర్వకంగా వుండాలి.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి పేరిట, వారి ఉత్తర్వు క్రింద)

కె.వి.రమణాచారి,

పదవీరీత్యా ప్రభుత్వ కార్యదర్శి (ఐ & పి.ఆర్)

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

2005 క్కు చట్టం (2005